ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 12 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 255 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:11 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

అయోధ్యలో బాల రాముడికి అభిషేకం

అయోధ్య రామ మందిరానికి తొలి వార్షికోత్సవం

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జనవరి 11 (ప్రజాజ్యోతి): అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ సందర్భంగా అయోధ్యలో ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రధాన వేడుకలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. మొదట బాలరాముడికి

మిగతా 12లో..

తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

27న హాజరుకానున్న రాహుల్, ఖర్గే

హైదరాబాద్,జనవరి11(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈనెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ హైకమాండ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు

మిగతా 2లో..

నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి

శంకుస్థాపన

పలు నమూనాలు పరిశీలించిన సిఎం

ఉస్మానియాపై అధికారులతో సమీక్ష

కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం

హైదరాబాద్,జనవరి11(ప్రజాజ్యోతి): ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, స్కై ఓవర్ లాంటి నిర్మాణాలు

మిగతా 2లో..

డూ.. డూ బసవన్నా..

కనుమరుగవుతున్న గంగిరెద్దుల సాంప్రదాయం

- అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు
- ఆదరణ లేక వలసపోతున్న కళాకారులు
- పెరుగుతున్న పట్టణ సంస్కృతి

భద్రాచలం/ఇల్లందు , జనవరి 11(ప్రజాజ్యోతి): భారతీయ జీవన విధానంలో పశు సంపదకు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. ఆవును గోమాతగా భావిస్తే.. ఎద్దు.. నందీశ్వరుడిగా పూజలు అందుకొంటున్నది. ఆ పాడి పశువులే ప్రధాన పాత్రధారులయ్యే జానపద కళారూపం "గంగిరెద్దులాట. మన సంస్కృతిలోనూ భాగమైంది. పూర్వకాలం నుంచీ మనుగడలో ఉన్న ఈ కళ..పల్లెవాసులతో పాటు పట్టణ వాసులనూ అలరిస్తున్నది. తెలుగు వారి పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రాధాన్యత ఉంది. సంప్రదాయం, సంస్కృతికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి. ఆరుకాలం శ్రమించి పండించిన పంటలు చేతికందే సమయంలో ఈ పండుగ రావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల కళ్లల్లో ఆనందం వెల్లు విరుస్తుంది. గంగిరెద్దుల విన్యాసాలు సంక్రాంతికే ప్రత్యేకమని చెప్పొచ్చు. అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు..అంటూ చెప్పే యజమాని సూచనలకు అనుగుణంగా తల ఊపే బసవన్నలు కొత్త వస్త్రాల

మిగతా 12లో..

'డూ..డూ బసవన్నా ఇటు రారా బసవన్నా.. అమ్మవారికి దండం బెట్టు..అయ్యగారికి దండం పెట్టు.. మన పరిమి శ్రీనివాస్ గారికి దండం పెట్టూ రారా బసవన్నా.. రారా బసవన్నా.. అంటూ..గంగిరెద్దులాట మన సంస్కృతిలో ఓ భాగం.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. గంగిరెద్దులాటలతో పల్లెలన్నీ సందడిగా మారుతాయి. గంగిరెద్దుల సందడి.. డూ..డూ బసవన్నల విన్యాసాలతో గ్రామాలు సందడిగా మారుతుండేవి . నేడు సరదా సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోషపెట్టే మేళగాళ్లు కనుమరుగవుతున్నారు. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఈ సాంప్రదాయం.. ప్రస్తుతం అరుదుగా దర్శనమిస్తుస్తోంది. గంగిరెద్దులను ఆడించే కుటుంబాలు ఇతర ఉపాధిని వెతుక్కోవడంతో క్రమంగా ఈ సాంప్రదాయం కనుమరుగవుతోంది. వాస్తవానికి గంగిరెద్దులాట అనేది ఒక జానపద కళారూపం. ఇది ప్రాచీనమైనది. కానీ, గంగిరెద్దులోళ్ల జీవితాలు చీకటి మయమయ్యాయి. అయితే పట్టణీకరణ గంగిరెద్దుల విన్యాసాల మీద కూడా కత్తిగట్టినట్లే అనిపిస్తుంది. పట్టణాలతో పాటు, పల్లెల్లో కూడా పెరుగుతున్న పట్టణీకరణతో గంగిరెద్దుల విన్యాసాలు మాయమవుతున్నాయి. కనుమరుగవుతున్న సాంప్రదాయాలపై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం..

త్వరలో ఎమ్మెల్సీ.. అభ్యర్థుల ప్రకటన

పార్టీలో పనిచేసిన వారికే పదవులు

సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత

దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,జనవరి11(ప్రజాజ్యోతి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు

మిగతా 2లో..

కేటీఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిస్తున్నారు

ఫార్ములా కేసులో అవినీతి అన్నది ఎసిబి, ఈడి తేలుస్తాయి

26నుంచే కొత్త రేషన్ కార్డులు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,జనవరి11(ప్రజాజ్యోతి): కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిసతున్నారని, ఆయనకు ఎలా బుద్ధి చెప్పాలో వారికి తెలుసని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిఎంను తిడుతూ వాడుతున్న భాష ఆయన దిగజారుడు రాజకీయాన్ని సూచిస్తోందన్నారు. మా ప్రభుత్వం ఏ ఒక్కరి మీద కక్షపూరితంగా చర్యలు చేపట్టడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కారు రేసింగ్ లో చట్టం తన పని తానే చేసుకుని పోతుంది.. కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డినీ లొట్టపీస్ ముఖ్యమంత్రి అన్నారు ఆయన బాషకు నమస్కారం.. ఆయన మాట్లాడే ప్రతి మాటను ప్రజలు గమనిస్తున్నారు.. విచారణ కాకుండా ఈ ప్రభుత్వం ఏ ఒక్కరినీ అరెస్టు చేయదు.. అది బండి సంజయ్ కి కూడ బాగా తెలుసు.. విచారణ లేకుండా ఈ ప్రభుత్వం ఎవరిని

మిగతా 2లో..

టెట్ పరీక్షలో గందరగోళం

సర్వర్ డౌన్‌తో 150మంది పరీక్షకు దూరం

హైదరాబాద్,జనవరి11(ప్రజాజ్యోతి): తెలంగాణలో నిర్వహిస్తోన్న టెట్ పరీక్షలో గందరగోళం నెలకొంది. శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షా కేంద్రంలో గందరగోళం చోటు చేసుకుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2గంటలకు మొత్తం 750 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 467 మంది హాజరయ్యారు. సర్వర్ డౌన్ కారణంగా 150 మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష నిలిచిపోయింది. దీంతో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. అభ్యర్థులకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు శంషాబాద్- షాబాద్ రహదారిపై బైఠాయించారు.ఓ

నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు

నల్లగొండ, జనవరి 11 (ప్రజాజ్యోతి): అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు

మిగతా 12లో..

నేటినుంచి పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,జనవరి11(ప్రజాజ్యోతి): సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు.

మిగతా 12లో..

సిద్దిపేట జిల్లాలో ఘోర విషాదం

- కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం
- హైదరాబాద్‌కు చెందిన ఐదురుగు మునక
- సరదాగా వచ్చి డ్యామ్‌లో మునిగి మృతి
- విషయం తెలసి..తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు

సిద్దిపేట,జనవరి11(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కుక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ

మిగతా 2లో..

సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి

కాంగ్రెస్ దాడిని ఖండించిన కేటీఆర్, హరీష్ రావు

భువనగిరి/హైదరాబాద్,జనవరి11(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో

మిగతా 2లో..

సంపాదకీయం

జాతిని జాగృతం చేసిన స్వామి వివేకానంద !

భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానంది. ఆయన ఎప్పుడూ యువతను మేల్కొల్పుతూనే ఉంటారు. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని. యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే 'డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అంటారు'వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని' దేనికి భయపడవద్దని అంటారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామీజీ తరచూ అనేవారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను 'నేషనల్ యూత్ డే' గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగు తుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేయడం ద్వారా భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద. యువత తమ తెలివితేటలతో ఆధునిక భారత నిర్మాణానికి పూనుకోవడం ద్వారానే ఆయనకు నివాళి అర్పించగలదు.. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఆయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చిన వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ఇంతటి ఘనత సాధించిన స్వామి వివేకానంద కేవలం ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించింది. వివేకానందుడు తన సందేశంలో భారతదేశ మత సామరస్యాన్ని గురించి, వైవిధ్యాన్ని గురించి వివరించాడు. ప్రాచీన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో దాడులు ఎదుర్కొన్న నుంచి ఇజ్రాయెలీలు, పార్సీలు వంటివారిని స్వీకరించి హృదయాలకు హత్తుకున్న భారతదేశానికి చెందినవాడినని గర్విస్తున్నానన్నాడు. వివిధ మార్గాల ద్వారా సాగిన మానవులంతా భగవంతుణ్ణి చేరుకుంటారని చెప్పే హిందూ సూక్తులను, భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించాడు. చారిత్రకంగా ఎన్నో నాగరికతలు, దేశాలను నాశనం చేసిన మూఢభక్తి, మతతత్వాలను సర్వమత సమ్మేళనం దూరం చేస్తుందని విశ్వసిస్తున్నట్టు చెప్పాడు. తరవాత రామకృష్ణ పరమహంస సాహచర్యలో జీవితం గడిపాడు. రామకృష్ణ పరమహంస నుంచి నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. అలా చదువుకుంటూనే మెల్లగా సన్యాస మార్గంలోకి నడిచాడు. కుటుంబ కష్టాలను ఈడుస్తున్న సమయంలోనే 1886లో రామకృష్ణ పరమహంస మరణించారు. రామకృష్ణులవారు చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి ఒక మఠాన్ని ఏర్పాటు చేసుకుని అందులో ఉండేవారు. వాళ్ళకి నరేంద్రుడు నాయకుడిగా ఉండేవారు. కొంతకాలం తరువాత వివేకానంద దేశమంతటా పర్యటించాలనుకున్నారు. భారతదేశమంతటా ప్రయాణించి భారతీయుల స్థితిగతులను ప్రత్యక్షంగా చూసారు.ఆ సమయంలో పేదవాళ్ళ పరిస్థితి చూసి చలించి పోయారు. భారత దేశం బానిసత్వంలో మగ్గిపోవడానికి, మూఢనమ్మకాలే కారణమని గుర్తించారు. భారతదేశంలోని వివిధ మతాలను వాటి తత్వాలలను అర్థం చేసుకున్నారు. భారతీయ ఆధ్యాత్మిక సందేశాన్ని ఇతర దేశాలకు అందించాలనుకున్నారు. అలా దేశమంతా పర్యటిస్తూ చివరికి కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడ సముద్రంలో కొంత దూరంలో కనపడుతున్న ఒక చిన్న కొండ లాంటి ప్రదేశానికి ఈదుకుంటూ వెళ్లి అక్కడ మూడు రోజుల పాటు ధ్యానం చేసారు. ఆ ధ్యానంలో తాను ఇన్ని రోజుల నుండి చుసిన వాటిని స్పష్టంగా అర్థం చేసుకున్నారు. పాశాత్య దేశాలకు వెళ్లి భారతదేశపు గొప్పతన్నాని చాటాలని అలాగే తిరిగి వచ్చిన తరువాత నిరాశ నిస్పృహలతో నిండిపోయిన భారతీయులను మేల్కొలపాలని నిర్ణయించు కున్నారు. అయితే చికాగో లో జరగబోయే సర్వమత మహా సభలకు వెళ్లాలని, అక్కడ భారతదేశ గొప్పతన్నాని, ఆధ్యాత్మికను చాటి చెప్పాలనుకున్నారు. అలా షికాగో ద్వారా భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. 1893 సంవత్సరం సెప్టెంబర్ 11 న తేదీన ప్రారంభమయ్యాయి. ఇతర మతాలకు చెందిన గొప్ప గొప్ప వాళ్ళందరూ.. సూటు బూట్లతో రెడీ అయ్యి ఉంటారు. కానీ వివేకానంద దుస్తులు, వేషధారణ చూసి ఆయన్ని ఎవరూ కూడా గౌరవించలేదు. చులకనగా చూస్తారు. సభలో ఒక్కొక్కరుగా లేచి వాళ్ళ మతాల గొప్పతనం గురించి మాట్లాడుతుంటారు. చివరగా స్వామి వివేకానంద వంతు రానే వచ్చింది. స్వామిజి నిల్చుని గంభీరమైన గొంతుతో 'అమెరికా దేశపు సోదర సోదరీ మణులారా' అని పలకరించే సరికి ఆ ఒక్క పిలుపికి సభలో ఉన్న 4000 మందికి పైగా జనం లేచి 2 నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లు కొట్టారట. అప్పటి వరకు అందరు 'లేడీస్ అండ్ జెంటిల్ మెన్' అంటూ స్పీచ్ మొదలు పెట్టారు కానీ వివేకానంద సోదర సోదరీమణులారా అని పలకరించేసరికి ఆ పిలుపులో ఆత్మీయత వాళ్ళ హృదయాలను తాకింది. ఏ స్వార్థం లేని పిలుపుకి కొంతమంది కన్నీరు కూడా కార్చారు. ఆ చప్పట్ల శబ్దం ఆగిన తరువాత ఆయన భారతదేశ గొప్పతనం గురించి మన దేశంలో ఆధ్యాత్మికత, సనాతన దర్మం, సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రసంగించారు. దానితో సభ మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. సభలో ఉన్న మేధావులు, గొప్ప గొప్ప వాళ్లంతా తమ స్థాయిని కూడా మర్చిపోయి చిన్న పిల్లల్లా ఎగబడుతూ స్టేజి వద్దకు వచ్చి స్వామిజీకి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అప్పటి వరకు భారత దేశం అంటే, మూఢ నమ్మకాలతో, చెట్లకు పుట్లకు పూజలు చేసే ఒక అనాగరికమైన దేశం అనే భావన ఉన్న వాళ్లందరికీ భారత దేశం పట్ల ఉన్న అపోహలను తొలగించారు. గౌరవం కలిగేలా చేసారు. భారత దేశపు స్థాయిని పెంచారు. ఆ తరువాత కూడా చాలా కాలం పాటు దేశమంతా పర్యటిస్తూ ప్రసంగాలు చేస్తూ, రామకృష్ణ మఠాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చారు. 1902 సంవత్సరం జులై 4 తేదీన రాత్రి 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.

సిద్దిపేట జిల్లాలో ఘోర విషాదం

మొదటిపేజీ తరువాయి..

ఆస్పత్రికి తరలించారు. వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు. అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు. అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వాత డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్లు. వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

త్వరలో ఎమ్మెల్సీ.. అభ్యర్థుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు.

గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు.

యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి

శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి..

చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు.

ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు.

చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

ఆందోళనకరంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఎండి జార్జివా వ్యాఖ్య

న్యూఢిల్లీ,జనవరి11(ప్రజాజ్యోతి): 2025లో భారత ఆర్థిక వ్యవస్థ గురించి అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ విషయానికి వస్తే 'కొంచెం బలహీనంగా' ఉంటుందని అంచనా వేశారు. ఈ సంవత్సరం ప్రపంచం చాలా అనిశ్చితిని చూస్తుందని, ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానంపై అనిశ్చితి ఉన్నట్లు జార్జివా చెప్పారు. 2025 సంవత్సరంలో ప్రపంచ వృద్ధి స్థిరంగా ఉండే అవకాశం ఉందని, ప్రాంతీయ వైవిధ్యాలు అందులో కనిపిస్తాయని ఆమో వార్షిక మీడియా రౌండ్ టేబుల్ సమావేశంలో

అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ 2025 లో కొద్దిగా బలహీనపడవచ్చని జార్జివా ఆందోళన వ్యక్తం చేశారు. అయితే దీని గురించి ఇంకేమీ చెప్పలేదు. దీనిపై మరిన్ని వివరాలు ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై రాబోయే నివేదికలో ఇవ్వబడతాయని అన్నారు. అమెరికా మనం ఊహించిన దానికంటే చాలా మెరుగ్గా పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో యూరోపియన్ యూనియన్ కొంచెం నిలబడిందని, భారతదేశం కొంచెం బలహీనంగా ఉందని ఆమె అన్నారు. దీంతో పాటు బ్రెజిల్ కొంతవరకు అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, దేశీయ డిమాండ్‌కు కొనసాగుతున్న సవాళ్ల నుంచి ఒత్తిడిని ఎదుర్కొంటోందని జార్జివా అన్నారు. వారి అన్ని ప్రయత్నాలు ఉన్నప్పటికీ, తక్కువ ఆదాయ దేశాలు గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే పరిస్థితిలో ఉన్నాయని జార్జివా అన్నారు. ఈ క్రమంలో 2025లో ఆర్థిక విధానాలకు సంబంధించి చాలా అనిశ్చితి ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ పరిమాణం, పాత్రను దృష్టిలో ఉంచుకుని, రాబోయే పరిపాలన విధాన చర్యలు, ముఖ్యంగా సుంకాలు, పన్నులు, నియంత్రణ వంటివి ఉంటాయన్నారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అదనపు సుంకాలను విధించే ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. జనవరి 20న ఆయన అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుంకాలను కీలక విధాన సాధనంగా ఉపయోగించాలనే తన ఉద్దేశాన్ని ఆయన బహిరంగంగా ప్రకటించారు. ఈ అనిశ్చితి వాణిజ్య విధానం ముందుకు సాగడానికి సంబంధించినదని జార్జివా చెప్పారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను మరింత పెంచుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రపంచ సరఫరా వ్యవస్థపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలు అనిశ్చితికి గురవుతాయని ఎఓఈ మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు.

సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది.

బిజెపి సిఎం అభ్యర్థి రమేశ్ బిధూడియే

ఆప్ అధినేత కేజ్రీవాల్ వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి11(ప్రజాజ్యోతి): దిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో ఆప్, భాజపా ఒకదానిపై ఒకటి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. ఈక్రమంలో తనకు ఉన్న సమాచారం ప్రకారం భాజపా సీఎం అభ్యర్థి రమేశ్ బిధూడీ అని ఆమ్‌ఆద్మీపార్టీ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్‌అన్నారు. ఇంతకుముందు దిల్లీ సీఎం ఆతిశీ కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. 'మాకున్న సమాచారం మేరకు రమేశ్ బిధూడీనే భాజపా తన సీఎం అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండుమూడు రోజుల్లో దీనిపై ప్రకటన రానుంది. సీఎం అభ్యర్థి అవుతున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు. దేశ రాజధాని విషయంలో ఆయన విజన్ ఏంటో చెప్పాలి. భాజపా తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత.. దిల్లీ అభివృద్ధి, ఇతర అంశాలపై సీఎం అభ్యర్థులు చర్చలో పాల్గొనాలి' అని కమలం పార్టీకి కేజీవ్రాల్ సవాల్ విసిరారు. దిల్లీ సీఎం అతిశీ లక్ష్యంగా రమేశ్ బిధూడీ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. 'సీఎం అతిశీ ఆమె తండ్రినే మార్చేశారు. గతంలో ఆమెకు ఒక ఇంటి పేరు ఉండగా.. ప్రస్తుతం మరో పేరును వినియోగిస్తున్నారు. అంతేకాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన అఫ్జల్ గురుకు క్షమాభిక్ష ప్రసాదించాలంటూ ఆమె తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు' అంటూ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తన నియోజకవర్గంలోని అన్ని రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతాం' అని పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. తనపై చేసిన వ్యాఖ్యలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఓట్ల కోసం ఇంతకు దిగజారుతారా అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. దిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే నెల 5వ తేదీన పోలింగ్, 8న ఓట్ల లెక్కింపు జరగనుంది.

నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో బర్త్‌డే పార్టీ

నిజామాబాద్,జనవరి11(ప్రజాజ్యోతి): ఆస్పత్రిలో రోగుల బాగోగులు చూడాల్సిన వైద్య సిబ్బంది బర్త్‌డే పార్టీల పేరుతో విధులు మరిచారు. దీంతో రోగులు నిలదీయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఆస్పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. విధులు మరచి వినోదాల్లో మునిగి తేలిన ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరుపై రోగులు, బంధువులు దుమ్మెత్తి పోస్తున్నారు. రోగులను గాలికొదిలేసి జన్మదిన వేడుకలు చేసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రినే ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేసిన అధికారి తీరును నిరసిస్తూ ఆస్పత్రి ఎదుటే పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌పై రోగులు మండిపడ్డారు. ప్రతిమారాజ్ తన ఛాంబర్‌ను ప్రైవేట్ ఫంక్షన్ హాలుగా మార్చేసి బర్త్ డే వేడుకలు నిర్వహించారని రోగులు ఆరోపిస్తున్నారు.

స్పత్రి సిబ్బంది మొత్తం ఒకే చోట చేరి వేడుకలు చేసుకుని సంబరాల్లో మునిగితేలారు. అయితే అదే సమయంలో ఆస్పత్రి సిబ్బంది తీరుతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్ష్మి అనే మహిళకు ఫిట్స్ రావడంతో కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.

అయోధ్యలో బాల రాముడికి అభిషేకం

మొదటిపేజీ తరువాయి..

మహాభిషేకం నిర్వహించారు. పంచామృతం, సరయూ నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు ఉదయం నుంచే ఆలయంలో క్యూ కట్టారు. కాగా, నేటి నుంచి జనవరి 13 వరకూ ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. బాలరాముడికి అభిషేకం చేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. మరోవైపు తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

మొదటిపేజీ తరువాయి.. మహాభిషేకం నిర్వహించారు. పంచామృతం, సరయూ నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు ఉదయం నుంచే ఆలయంలో క్యూ కట్టారు. కాగా, నేటి నుంచి జనవరి 13 వరకూ ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. బాలరాముడికి అభిషేకం చేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. మరోవైపు తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి..

పూర్తి కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ప

స్కాలర్షిప్ కోసం ఆధార్ లో పేరు అప్డేట్ చేసుకోండి

టెన్త్ మెమోలో ఉన్న ప్రకారం నమోదు చేసుకోవాలి

ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్

బెల్లంపల్లి, జనవరి 11(ప్రజాజ్యోతి)

బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు మీయొక్క పదవ తరగతి మెమోలో ఏ విధంగా అయితే పేరు ఉంటుందో అదే విధంగా ఆధార్ కార్డులో పేరు మార్చుకొని మొబైల్ నెంబర్ను మరియు వేలిముద్రను అప్డేట్ చేసుకొని ఈనెల 16వ తేదీలోగా స్కాలర్షిప్ అప్లై మరియు రెన్యువల్ చేసుకోగలరని కళాశాల

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్కాలర్షిప్ ఇంచార్జ్ మహమ్మద్ రఫీ తెలిపారు. పదవ తరగతి మెమోలో ఉన్న విధంగా పేరు ఆధార్ కార్డులో కూడా ఉండాలని, లేనట్లయితే స్కాలర్షిప్ ఆన్లైన్లో అప్లికేషన్ తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి విద్యార్థులంతా పదో తరగతి మెమోలో పేరు ఉన్న విధంగా ఆధార్ కార్డులో కూడా అప్డేట్ చేయించుకుని తద్వారా ఈనెల 16వ తేదీలోగా స్కాలర్షిప్ అప్లై మరియు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలోని స్కాలర్షిప్ నోడల్ ఆఫీసర్ కిష్టయ్య ని ఈ క్రింది ఫోన్ నెంబర్ 97018 67606లో సంప్రదించగలరని కోరారు.

శరణాలయం లో వివేకానంద జయంతి వేడుకలు

బెల్లంపల్లి, జనవరి 11(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల పరిధిలోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్ లో గల సేవాజ్యోతి శరణాలయం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా

నిర్వహించారు, ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగరలు మాట్లాడుతూ నేటి యువత సన్మార్గంలో నడిచి భారత్ ను స్వశక్తి భారత్ గా నడిపించాలి , అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు యువతి యువకులు ముందుకు రావాలని కోరారు, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు, నిరంతరం సేవలు చేస్తున్న సేవాజ్యోతి శరణాలయం కు మీరంతా తోడునీడగా నిలవాలని ఎవరైనా సహాయం చేయాలనుకుంటే గూగుల్ ఫే ఫోన్ ఫే నెం:9666152321 కు సహాయం అందించి ఆదరిస్తారని ఆశిస్తున్నాము అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం నిర్వాహకులు స్వప్న సగర కృష్ణ సగర, మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ 107 జిల్లా సంయుక్త కార్యదర్శిగా సిర్ప శ్రీకాంత్

బెల్లంపల్లి, జనవరి 11(ప్రజాజ్యోతి):

తాండూర్ వాసవి క్లబ్ సభ్యుడు సిర్ప శ్రీకాంత్ కు వి 107 ఎ జిల్లా క్లబ్బులో సంయుక్త కార్యదర్శిగా చోటు కల్పించామని జిల్లా గవర్నర్ వాసవియన్ ఇల్లందుల కిషోర్ తెలియజేశారు ఈ సందర్భంగా సిర్ప శ్రీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు జిల్లా క్లబ్ లో అవకాశం కల్పించిన గవర్నర్ ఇల్లందుల కిషోర్ జిల్లా కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ కేశెట్టి సంతోష్ కుమార్ కు జిల్లా కోశాధికారి బోనగిరి వేణుగోపాల్ కు కృతజ్ఞతలు తెలిపుతు నా వంతుగా నా వంతుగా నేను పూర్తిస్థాయిలో సేవలు అందిస్తానని తెలిపారు.

ఆదర్శగని కనుమరుగు కానుంది

నస్పూర్, జనవరి 11 (ప్రజాజ్యోతి):

శ్రీరాంపూర్ ఏరియాలోనే అన్ని గనులకు రారాజుగా నిలిచిన ఆర్కే6గని ఈ సంవత్సరం అగష్టు వరకు మాత్రమే నడుస్తుందని గని మేనేజర్ తిరుపతి తెలిపారు. శనివారం గని మేనేజర్ మాట్లాడుతూ, 1975లో ప్రారంభమైన గని ఈ నెల జూన్ 10న 50సంవత్సరాల వేడుకలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గనిలో మొత్తం 29.80 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉండగా ప్రస్తుతానికి 14.78 మిలియన్ టన్నులు తీయబడినవని, ఇంకా 13.95 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. గనిలో జి%-%9, జి%-%12 గ్రేడ్ బొగ్గు ఉందని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా వంద శాతం పైగా ఉత్పత్తితో సింగరేణిలోనే ఉత్తమ గనిగా పేరు ఉందని తెలిపారు. ఉత్పత్తితో పాటు 2024 సంత్సరంలో ప్రమాదరహిత గనిగా నిలవడం గొప్పవిషయమని తెలిపారు. ప్రస్తుతానికి 106శాతనికి పైగా ఉత్పత్తి సాధిస్తూ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

నిర్మల్ కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

నిర్మల్ టౌన్ జనవరి,11(ప్రజాజ్యోతి)

శనివారం కలెక్టరేట్ లో నీ సమావేశం మందిరంలో వడ్డే

ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాధల్ని తెలిపిన వారిమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే లక్ష్మి

నిర్మల్ టౌన్ జనవరి,11(ప్రజాజ్యోతి)

సంక్రాంతి పండగ సందర్భంగా పిఓడబ్ల్యూ ఐ ఎఫ్ టి యు

ఆధ్వర్యంలో శనివారంరోజున, కబాడీముగ్గుల, మ్యూజికల్ చైర్ పోటీలు క్రీడలు నిర్వహించారు.సంక్రాంతి పండగ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రం రామ్ నగర్ లో, శనివారం,రోజున ప్రగతిశీల మహిళా సంఘం. (పి ఓ డబ్ల్యు)(టి యు సి ఐ)జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కబాడీ,ముగ్గులు మ్యూజికల్ చైర్, పోటీలు క్రీడలు, నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలో మొదటి బహుమతి రెండవ బహుమతి గెలుపొందారు. వీరికి పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె లక్ష్మి మొదటి బహుమతిఅందజేశారు రెండవ బహుమతి పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ లక్ష్మి అందజేశారు మ్యూజికల్ చైర్ లో మొదటి బహుమతి రవీనా, రెండవ బహుమతి అర్చన, లకుబఎఫ్టియు జిల్లా కార్యదర్శి కే రాజన్న ఎస్ గంగన్నలు అందజేశారు ఈ సందర్భంగా కే లక్ష్మి మాట్లాడుతూ ఆటలు శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు ఈరోజు మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు ఆయన మహిళలను రెండవ శ్రేణి పౌరులుగా మాత్రమే చూస్తున్నారని మహిళలకు తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు మహిళా ప్రతిభకు తగిన గుర్తింపు దక్కాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గంగామణి గోదావరి,అనసూయ సునంద

జమున గంగవ్వ రాజవ్వ తదితరులు మహిళలు పాల్గొన్నారు..

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

గెలిస్తే గర్వం - ఓడితే నిరాశ చెందొద్దు

-ఆటను ఆస్వాదించాలి.. గెలుపు క్రికెట్ ఆటది

-బోథ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, జనవరి 11 (ప్రజా జ్యోతి):

బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలో అంబెడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టొర్నమెంట్ లో.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్. ముందుగా ఎమ్మెల్యే టాస్ వేసి టొర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపోటములను పక్కన పెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం ఓడితే నిరాశ చెందొద్దని తెలిపారు. అలాగే గెలుపు క్రికెట్ ఆటదని చెప్పారు. ముఖ్యంగా ఆటను ఆస్వాదించాలని క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటుగా

శారీరక దృఢత్వం పెంపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీలు తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, శ్రీధర్ రెడ్డి, బాపురెడ్డి, జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

నిర్మల్ అర్బన్ జనవరి 11 (ప్రజా జ్యోతి)

శనివారం కలెక్టరేట్ లో నీ సమావేశం మందిరంలో వడ్డే

ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాధల్ని తెలిపిన వారిమవుతామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని వేధించిన లెక్చరర్ పై కేసు నమోదు

నిర్మల్ టౌన్ జనవరి,11(ప్రజాజ్యోతి):

నిర్మల్ రూరల్ మండలంలోని ఓ గ్రామానికి విద్యార్థిని వేధించిన లెక్చరర్ పై కేసు నమోదు అయిన ఘటన శనివారం రోజు నిర్మల్ లో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపిన వివరాల మేరకు నిర్మల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాధితురాలు ఇంటర్మీడియట్ చదివే సమయంలో సదరు లెక్చరర్ ఫోన్లు, మెసేజ్లు చేస్తూ వేధించేవాడని, ప్రస్తుతం తాను హైదరాబాదులో చదువుతున్నప్పటికీ లెక్చరర్ పోన్ చేస్తూ వేధిస్తున్నాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగముగా వాహన డైవర్లతో అవగాహన కార్యక్రమం

- శ్రీరాంపూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ పై ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు

నస్పూర్, జనవరి 11 (ప్రజాజ్యోతి):

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి), మంచిర్యాల %ణజ్ఞా ూా%. భాస్కర్ %ర్యూా%, ఆదేశాల మేరకు జైపూర్ %ూాజ్ఞా ూా%. వేంకటేశ్వర్లు పర్యవేక్షణలో రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా శ్రీరాంపూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ పై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్

మాట్లాడుతూ.. వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. ఆటో డ్రైవర్లు, టాటాఏసీ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు తమ వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని సిఐ తెలియజేయడం జరిగినది. ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ కలిగి ఉండాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సి ఐ వేణు చందర్, జైపూర్ ఎస్సై శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్సైలు సంతోష్, లక్ష్మి ప్రసన్న, శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆటో, టాటాఏసీ, లారీ డ్రైవర్ లు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గాదేవి ఆలయానికి భక్తుల విరాళాలు

నస్పూర్, జనవరి 11 (ప్రజాజ్యోతి):

మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిరికే ఆవరణంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి ముందు నిర్మిస్తున్న ఆలయం మండప నిర్మాణానికి మిట్టపల్లి లావణ్య - కాంతారావు దంపతులు మంచిర్యాల వాస్తవ్యులు 10016/- రూపాయలు, తడుక పోశాలు మంచిర్యాల వాస్తవ్యులు 2016/- రూపాయలు ఆలయ కమిటీ సమక్షంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ట్రెజరర్ కుందారపు రమేష్, ఉపాధ్యక్షులు కట్కూరి రవీందర్, కుందారపు రాములు, కార్యవర్గ సభ్యులు కుడికాల రమేష్, ముఖ్య సలహాదారు గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ .... శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తోడుపడవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో రోడ్డు భద్రత వారోత్సవాల సదస్సు

- యూనియన్ అధ్యక్షుడు రాగిడి రాజు

నస్పూర్, జనవరి 11 (ప్రజాజ్యోతి):

రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐ వేణు చందర్, ఎస్సైలు సంతోష్, లక్ష్మి ప్రసన్న సమక్షంలో శనివారం ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రత అవగాహన సదస్సు జరిగింది. ఇందులో భాగంగా కృష్ణ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షుడు రాగిడి రాజు మాట్లాడుతూ.. ఎక్కువ సమయం రోడ్డుపైన తిరిగేది మనమే కనుక ఆటోలో ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానానికి చేరవేయడం ఆటో డ్రైవర్ల బాధ్యత అని గుర్తు చేశారు. మన ఆటోలో ప్రయాణించే ప్యాసింజర్ వెనకాల వారిపై ఆధారపడి జీవించే కుటుంబం ఉంటుంది. కాబట్టి వేగంతో వెళ్లకుండా నిదానంగా వెళ్లి వారిని గమ్యస్థానంలో చేర్చాలని అన్నారు. పోలీస్ అధికారులు చెప్పినట్టుగా రోడ్డు భద్రత అంశాలను తూచా తప్పకుండా పాటిస్తూ అపరిచితులు, అనుమానస్పదమైన వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం తెలియజేయాలని, ఆటో డ్రైవర్లు ఎల్లవేళలా సహకరిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు భోగే సమ్మయ్య, బొబ్బల కుమార్, ఎండి రహీం, రాజ్ కుమార్, క్రాంతి, శివ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి బంజారా దీక్ష భూమిలో జాతర ఉత్సవాలు

నార్నూర్ జనవరి 11(ప్రజా జ్యోతి) :

నార్నూర్ మండలం కేంద్రంలోని కొత్తపల్లి హెచ్ గ్రామంలో ఘనంగా బంజారా దీక్ష

గురువు శ్రీ సంత్ ప్రేమసింగ్ మహారాజ్ గురు మిలన్ భోగ్ దినోత్సవం సందర్భంగా ప్రతీ సవంత్సరం జాతర ఉత్సవాలు నిర్వహించడంతో శనివారం రోజు నాలు మూలల నుంచి బంజారా సమాధానం వేల సంఖ్యలో పాల్గొని ఉత్తసావని విజయవంతం చేయడం జరిగింది ఈ జాతర ఉత్సవాలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏంపి గేడం నగేష్.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్. ఆసిఫాబాద్ ఇంచార్జి శామ్ నాయక్. భోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.మరియు తెలంగాణా, మహారాజ్ నుంచి ఎమ్మెల్యే అధికారులు ప్రజాప్రతినిధులు బంజారా సమాజ పెద్దలు. భక్తులు తదితరులు వచ్చి ఉత్సావం ను విజయవంతం చేయడం జరిగింది

కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి కృషి

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
కురుమూర్తి గిరి ప్రదక్షిణ ప్రారంభం

అడ్డాకుల. జనవరి 11 (ప్రజా జ్యోతి) పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కురుమూర్తి గుట్ట వద్ద నిర్వహించిన గిరి ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుమూర్తి గిరి ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత 70 సంవత్సరాలలో కురుమూర్తి క్షేత్రానికి ఏ ముఖ్యమంత్రి రాలేదని,

కురుమూర్తి స్వామి దర్శనానికి వృద్ధులు, వికలాంగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రిని కోరడంతో మన పాలమూరు ముద్దుబిడ్డ, కురుమూర్తి క్షేత్రానికి దర్శనానికి రావడంతో పాటు, ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి 110 కోట్లు మంజూరు చేసి, కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. దేవాలయ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపమని చెప్పడంతో భక్తుల సౌకర్యార్థం కళ్యాణమండపం, కాటేజెస్, తదితర అభివృద్ధి పనులు చేపట్టాలంటూ 66 కోట్లతో ప్రతిపాదనలు కలెక్టర్ గారికి పంపించడం జరిగిందని తెలియజేశారు. కురుమూర్తి గిరి ప్రదర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, మహబూబ్నగర్ మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ అర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి, కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

వనపర్తి, జనవరి 11 (ప్రజా జ్యోతి):
కీర్తిశేషులు గోనూరు యాదగిరి స్మారకార్థం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వనపర్తి క్రికెట్ లీగ్ సీజన్ 3ని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా గోనూరు యాదగిరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని స్నేహభావంతో క్రీడలను ఆస్వాదించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడులు:ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి11: నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏక్లాస్పూర్ గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట

ఆడుతుండగా టాస్ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఐదు మందిని 1. యాబన్న,2. వెంకటయ్య,3. మిగులాన,4.మహేష్,5.కృష్ణయ్య,ఐదుగురు వ్యక్తుల వద్ద నుండి రూ.6,700/-రూపాయలు, 05 ద్విచక్ర వాహనాలు మరియు 01 బజాజ్ ఆటో, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన, కోడిపందాలు ఆడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

మూసాపేటలో మట్టి మాఫియా

అడ్డాకుల, జనవరి 11 (ప్రజాజ్యోతి) మూసాపేట మండలంలోని సంకలమద్ది గ్రామ పరిధిలో గల పందిగుట్ట నుంచి శనివారం ఇటాచీలతో మట్టిని తవ్వి అక్రమ రవాణా చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని సామాజిక కార్యకర్త , నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. శనివారం సాయంత్రం " ప్రజా జ్యోతి " తో ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా వేముల స్టేజి వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వంతన కోసం సదరు కాంట్రాక్టర్ రెవిన్యూ, మైనింగ్, ఇతర శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మట్టిని అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిపారు. శనివారం సెలవు దినం కావడంతో అధికారుల అటువైపు చూడరన్న ధీమాతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సంకలమద్ది పందిగుట్ట నుంచి భారత్ బెంజ్ లు, ట్రిప్పర్లతో గుట్టలోని మట్టిని దర్జాగా అక్రమ రవాణా చేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 70 నుంచి 80 భారత్ బెంజ్, టిప్పర్లతో ఈ అక్రమ మట్టి రవాణాలను సదరు కాంట్రాక్టర్ చేసినట్లు ఆయన ఆరోపించారు. శనివారం బ్రిడ్జి పనుల కోసం ఈ అక్రమ మట్టి రవాణాను కొనసాగిస్తుండగా కొందరు నేనుసైతం స్వచ్ఛంద సంస్థ దృష్టికి తీసుకువచ్చారని, దీంతో వెంటనే స్పందించిన సామాజిక కార్యకర్త , నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఈ మొత్తం వ్యవహారంపై ఆరా తీశారు. ఈ విషయమై మూసాపేట తహసిల్దార్ రాజు, మైనింగ్ ఏడి సంజయ్ కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా అక్రమ మట్టి రవాణా చేసిన బిడ్జి కాంట్రాక్టర్ పై కేసులు నమోదు చేసి, వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయా వాహనాలను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ మట్టి రవాణా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, లేదంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వడ్డెరలకు ప్రభుత్వం అండగా ఉంటుంది : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం
– రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి, జనవరి 11 (ప్రజా జ్యోతి): స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వడ్డె ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నా రెడ్డి వేరు వేరుగా పాల్గొన్నారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వడ్డెర లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని, ఓబన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం: రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మహనీయులు వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్ర ప్రాధాన్యతను తెలియజేశారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి

ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న

నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కోవాలని తెలిపారు. వడ్డెరల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ పుట్టపాకుల మహేష్, వడ్డెరల సంఘం జిల్లా నాయకులు దాసర్ల భూమయ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, తిరుపతయ్య, వడ్డెర సంఘం నాయకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దేశం కోసం చేసిన త్యాగం, కృషి నిరుపమానం

– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్

వనపర్తి, జనవరి 11 (ప్రజా జ్యోతి): "జై జవాన్, జై కిసాన్" అనే నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించిన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దేశం కోసం చూపించిన త్యాగం, కృషి నిరుపమానమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల

విజయ చందర్ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి, వడ్డే ఓబన్న 209వ జయంతీలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ.. దేశ సేవకుడు, సరళతకు ప్రతీక, భారతదేశ రెండవ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయనకు మనమంతా గౌరవ నివాళులు అర్పిద్దామన్నారు. "జై జవాన్, జై కిసాన్" అనే నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించిన శాస్త్రి దేశం కోసం చూపించిన త్యాగం, కృషి నిరుపమానమని అన్నారు. ఆయన ఆశయాలు, విలువలు మనందరికీ స్ఫూర్తిగా నిలవాలనీ కోరారు. ఆయన సేవలను గుర్తుచేసుకొని, దేశ సర్వోన్నత లక్ష్యాల సాధన కోసం మనమందరం అంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ నక్క రాములు చంద్రకళ ఎల్ఐసి కృష్ణ లక్ష్మీ రవి యాదవ్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్ తిరుపతయ్య నరేష్ మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఆర్ బి రవి సాగర్ సంగాకర ఖాజా బాబా ఇర్ఫాన్ అస్లాం సమీర్ జాంగిర్ వసీం ఈశ్వర్ సురేష్ కిరణ్ నందిమల్ల కిషోర్ కిరణ్ మోహన్ రాజ్ ప్రమోద్ శివ రియాజ్ జునేత్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న ధైర్యం,త్యాగం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం: జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ

గద్వాల జనవరి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): వడ్డే ఓబన్న జీవితం,స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి ఆవరణంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని,ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు,సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు.వడ్డే ఓబన్న జయంతి ఉ

త్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని,ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు.వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ పాలకుల వ్యతిరేకంగా చేసిన పోరాటం చాలా ప్రాముఖ్యమైనదని,ఆయన యొక్క ధైర్యం,నిస్వార్థత, దేశభక్తి నేటి తరాలకు ఒక మార్గదర్శకంగా ఉందని ఆయన పేర్కొన్నారు.వడ్డే ఓబన్న వంటి మహానుభావుల త్యాగాలను గుర్తించి,మనం కూడా తమ మార్గంలో నడిచి,సమాజానికి,దేశానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఏవో వీరభద్రప్ప,బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

అది మావోల లేఖ కాదు.. గిట్టని వారి పని

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై ఆరోపణలన్నీ అవాస్తం
లేఖ రాసిందెవరో త్వరలో తేలుతుంది
జడ్చర్ల కాంగ్రెస్ నేతల విలేకర్ల సమావేశంలో వెల్లడి

చేసిన పని అని అభిప్రాయపడ్డారు. ఆ లేఖలో కేవలం రంగారెడ్డి గూడ గ్రామానికి సంబంధించిన అంశాలను మాత్రమే రాయడం, ఆ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే అనుచరులను గురించి మాత్రమే ప్రస్తావించడం తమ అనుమానానికి కారణమని తెలిపారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చేసిన పాదయాత్రలో ఏ హామీలనైతే ఇచ్చారో, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆ హామీలన్నింటినీ నెరవేర్చే విధంగా పని చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. పాదయాత్రలో చెప్పిన విధంగానే నియోజకవర్గంలోని 28వేల మంది విద్యార్థులకు ఉచితంగా బాటా బూట్లను పంపిణీ చేసారని, తాను పాదయాత్ర చేసిన సమయంలో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని గమనించి ఆ రోడ్ల అభివృద్ధి కోసం రూ.100 కోట్లకు పైగా నిధులను తీసుకొచ్చారని, ప్రస్తుతం ఆ రోడ్ల పనులన్నీ పురోగతిలో ఉన్నాయని గుర్తు చేసారు. ఒక్క ఏడాది కాలంలోనే జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఏ ఎమ్మెల్యే తీసుకురానన్ని నిధులను తీసుకువచ్చారని నిత్యానందం చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మావోల పేరుతో లేఖ రావడం అనుమానాస్పదంగా ఉందని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగినప్పుడు రాని మావోల లేఖ ఇప్పుడు ఎలా వస్తుందని పేర్కొన్నారు. ఈ లేఖ విషయంగా పోలీస్ డిపార్ట్ మెంట్ కూడా సీరియస్ గా ఉందని రెండు, మూడు రోజుల్లోనే దీని వెనకున్న వ్యక్తులు ఎవరో తెలుస్తుందని చెప్పారు. అశోక్ యాదవ్ మాట్లాడుతూ, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అంటే గిట్టనివారే మావోల పేరుతో ఆయనపై దుష్ప్రచారం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేను బద్నాం చేయలనే ఉద్దేశ్యంతోనే ఇలా చేస్తున్నారని, ఇది రాజకీయంగా ఆయనను ఎదుర్కోలేని వ్యక్తుల పన్నాగమేనని అభిప్రాయపడ్డారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత జడ్చర్లలో భూములు కొనలేదని, పైగా ఉన్న భూములు కూడా అమ్ముకున్నారని చెప్పారు. రంగారెడ్డిగూడ దేవుని మాన్యాలను కాపాడింది కూడా అనిరుధ్ రెడ్డేనని అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలను తీసుకొస్తున్న ఎమ్మెల్యేపై బురదచల్లే ప్రయత్నం తగదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తంగెళ్ల జ్యోతి, జడ్చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్కా వెంకటేశం, రాజుగౌడ్, ఖాజా, నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

✓జా జ్యోతి)ఎజడ్చర్ల : జనవరి 11 (ప్ర జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై మావోయిస్టుల పేరిట వచ్చిన లేఖలో ఎలాంటి వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

స్పష్టం చేసారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చేసిన పాదయాత్రలో ఏ హామీలైతే ఇచ్చారో ఆ హామీలను నెరవేర్చుకొనే దిశగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళు న్నారని, ఇది చూసి ఆయనంటే గిట్టనివారే మావోయిస్టుల పేరుతో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని అనుమానం వ్యక్తం చేసారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదిమి శివకుమార్, నిత్యానందం, అశోక్ యాదవ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగానే శివకుమార్ మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి, అవినీతి నియంత్రణే ధ్యేయంగా అనిరుధ్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న వారిని ఎమ్మెల్యే అణిచివేసారని, అవినీతికి పాల్పడింది తన బంధువులైనా ఎవరినీ వదిలిపెట్టకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావివ్వని నిఖార్సైన వ్యక్తి అనిరుధ్ రెడ్డి అని పేర్కొన్నారు.అలాంటి వ్యక్తిపై బురద చల్లాలనే ఉద్దేశ్యంతో ఉన్న వ్యక్తులో, పార్టీలో ఇలాంటి పని చేసి ఉంటాయని అనుమానం వ్యక్తం చేసారు. నిత్యానందం మాట్లాడుతూ, రంగారెడ్డిగూడలో మావోయిస్టుల పేరిట ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వేసిన లేఖ మావోల పని కాదని, ఇది ఎమ్మెల్యే అంటే గిట్టనివారు

పండుగకు ఊరెళ్ళే వారు జాగ్రత్తలు పాటించాలి

–జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్ కర్నూల్ జనవరి 11(ప్రజా జ్యోతి): సంక్రాతి పండుగకు ఊరెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్

వైభవ్ రఘునాథ్ జిల్లా ప్రజలకు సూచించారు. ఇంటికి తాళం వేసేటప్పుడు డోర్ కర్టన్ అడ్డంగా ఉంచి ఎవరు గమనించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఊరికి వెళ్లేటప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం అందించి ఇంటి పక్కన వారికి తెలపాలని సూచించారు.

ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే కొందరి బెదిరింపు లేఖలు

-మావోయిస్టు లేక ముమ్మాటికి ఆవాస్తవం
-మిడ్జిల్ మండల కాంగ్రెస్ నాయకులు.

జడ్చర్ల జనవరి 11 (ప్రజా జ్యోతి) జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి చేస్తూ జడ్చర్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొందరు మావోయిస్టుల పేరిట లేఖలు విడుదల చేస్తూ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు పై భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పేరిట శుక్రవారం లేక విడుదల చేసిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గంలోని మిడ్జిల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. ప్రజల మనిషిగా ఉంటూ, పేదల కష్టసుఖాలు తెలిసిన మా నాయకుడు అనిరుధ్ రెడ్డి పై ఈ విధంగా కుట్రపూరితమైన కార్యక్రమాలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ మావోయిస్టు లేక ముమ్మాటికి అవాస్తవం. దీనికి అభివృద్ధి నిరోధకకులే ముఖ్య కారణం అని ఆరోపించారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి

కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఇలాంటి దురాలోచనలు చేసి ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నాయకుడు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి సంవత్సరంలోని జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఎమ్మెల్యే ఎదుర్కొనే శక్తి లేక ఇలాంటి దురాలోచనలు చేస్తూ బెదిరించాలని చూస్తున్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడే నైజం కాదు అని అన్నారు. ఇలాంటి దుస్సహాసానికి ఒడగట్టిన నాయకుల్లారా ఖబర్దార్.ఈ తప్పుడు లేక విడుదల చేసిన వారి గురించి పోలీస్ అధికారులు విచారిస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సాయిలు ఎండి గౌస్ సంపత్ కుమార్ రాజారెడ్డి ఉస్మాన్ మల్లికార్జునెడ్డి పర్వతాలు నరేందర్ రెడ్డి శివ గౌడ్ రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం

- ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



రేగొండ జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్ : రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది కళ్యాణలక్ష్మీ %ఉ% షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.23,02,668 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ. ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా అనే సందేహం ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో.. అట్టి సందేహాన్ని నివృతి చేసేందుకే ఈరోజు రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అవగాహన కల్పించనునట్లు ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

సెంట్ మేరీ హై స్కూల్‌లో సంక్రాంతి ముందస్తు సంబరాలు

రాయపర్తి, జనవరి 11, ప్రజా జ్యోతి: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శనివారంసెయింట్ మేరీ హై స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తుగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగాపాఠశాలలో పిల్లలచే హరిదాసులు, గంగిరెద్దులు వేషధారణలు, మరియు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ సి.బి.పాల్ ,డైరెక్టర్స్ రవీనా రాజ్ ,వెంకట రెడ్డి , వేముల రమేష్ , కే సోమన్న మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రమేష్ ,బాబు తామస్, సుజాత, శైలజ, సరస్వతి, సుమలత, రాణి, పీ ఈ టి శైలజ మొదలగు వారు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

- మరిపెడ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్

మరిపెడ,జనవరి11(ప్రజాజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ అన్నారు.శనివారంమరిపెడ మండలం గిరిపురం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలనుప్రారంభించారు.ఈసందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని,పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు పివిఆర్ఎన్ శాస్త్రి,పరశురాములు,పట్ల మల్లయ్య,సోమ శ్రీనివాస్, నిర్వాహకులు రమేష్,మహేందర్, పరశురాం,రామకృష్ణ, ప్రసాద్, ఉపేందర్, రాంబాబు,వంశీ, గ్రామస్తులు, యువకులు,క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సంగెం బీజేపీ కొత్త దళపతి దామెరుప్పుల చంద్రమౌళి

-బిజెపిలో నూతన ఉత్తేజం..నూతన అధ్యక్షుడిగా యువ కెరటం

-పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తా చంద్రమౌళి...

సంగెం,(ప్రజాజ్యోతి): సంగెం మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా మొం డ్రాయి గ్రామానికి చెందిన యువనా యకుడు బిసి ముద్దుబిడ్డ దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం)ను హనుమకొండ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి బిజెపి సంగెం మండల నూతన అధ్యక్షులుగా చంద్రమౌళిని ప్రకటించారు. చంద్రమౌళి గతంలో గ్రామ పార్టీ అధ్యక్షుడిగా, మండల పార్టీ ఉపాధ్యక్షు డిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన లేని సేవలు చేసి బీజేపీ పార్టీ బ లోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ నా పై నమ్మకంతో నేను చేసిన కృషికి గుర్తింపుగా సంగెం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని,అందరి సహ కారంతో బీజేపీ పార్టీని గ్రామ స్థాయి నుండి మండల,జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే వరకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం జిల్లా మండల గ్రామ నాయకులు సియం ను ఘనముగా సత్కరించి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.

16వ డివిజన్ బీజేపీ కొత్త సారథి జాలిగాపు ప్రసన్న

సంగెం,(ప్రజాజ్యోతి): గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులుగా తెలంగాణ పోరాటంలో బీజేపీ తరుపున అను నిత్యం పోరాటం చేసిన ఉద్యమ కారులారు జాలిగాపు ప్రసన్న ఎన్నికై నారు. ఈ ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వనికి జిల్లా నాయకులకు, భూత్ అధ్యక్షులకు ధన్య వాదములు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లా డుతూ తమ పైన నమ్మకంతో డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన పెద్దలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు పని చేస్తానని తెలిపారు.

బిజేపి మండల అధ్యక్షునిగా 'శ్రీకాంత్ రెడ్డి'

హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు

ఆత్మకూరు, జనవరి 11, ప్రజాజ్యోతి: బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షునిగా ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, నియమకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మక్కకి, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావుగారికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్‌కి, కాచం గురు ప్రసాద్‌కి, గుజ్జ సత్యనారాయణ రావు కి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంతి లాల్‌కి, కొండి జితేందర్ రెడ్డి గారికి, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్‌కి, గురిజాల శ్రీరామ్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ఎదుగుదలకు అహర్నిశలు సహకరిస్తున్న బిజెపి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులకు, వివిధ మోర్చాల అధ్యక్షులకు, మండల నాయకులకు జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు బిజెపి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను, అందరి సహాయ సహకారాలతో బిజెపి పార్టీ బలోపేతానికి శాయ శక్తుల పాటుపడతానని తెలిపారు. నా పై నమ్మకం ఉంచి ప్రత్యక్షంగా, పరోక్షం గా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. సాధారణ కార్యకర్తలకు కూడా పదవులు వస్తాయనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మండలంలోని కార్యకర్తలు అందరికీ అందుబాటులో ఉండే రాష్ట్ర జిల్లా పార్టీ నాయకత్వం ఇచ్చే పిలుపుమేరకు పార్టీ కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేస్తానని తెలియజేసారు.

వికలాంగ యువతికి ఆర్థిక సహాయం అందించిన ఎస్.ఆర్.ఆర్ .ఫౌండేషన్

రాయపర్తి, జనవరి 11, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలోని వికలాంగ యువతికి 25,000 రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి విరాభిమాని, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు. ఎండీ .యూసఫ్ పెద్ద కుమార్తె కు ఆనారోగ్య పరిస్థితి రీత్యా 25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి, ఈ సహాయంని వారి కుటుంబనికి అందించిన ఎస్.ఆర్.ఆర్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు, ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, కోలా సంపత్, నేతవత్ శ్రీధర్,దేదావత్ ఉపేందర్, గట్టు ప్రవీణ్, కోట బిక్షపతి, ఎండి హుస్సేన్, సల్మాన్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయండి

మంగపేట,జనవరి11(ప్రజా జ్యోతి): మంగపేట మండలంలో ఎంఆర్పీఎస్, యంఎస్పి అనుబంధ సంఘాల ఈసంపెల్లి సురేందర్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించగఎంపెల్లి శంకర్ మాదిగ మండల ఇన్చార్జి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ రోజు జరిగే మాదిగల కళాకారుల బస్సు యాత్ర మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని ప్రారంభం గానున్న సందర్భంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డబ్బులుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాదిగలు హైదరాబాద్ నడి బొడ్డున డప్పు కొట్టి దండోరావేచి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మాదిగ పల్లెలకు వస్తున్న మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయాలనివారు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిల్ల సురేష్ మాదిగ జిల్లానాయకులు మరియు పరికి శ్రీను మాదిగ,గాజర్ల రాజు మాదిగ, యాసం హరీష్ మాదిగ,నైనరపు కేశవులు మాదిగ,ఎమ్మెస్ పి జిల్లా నాయకులు జర్నలిస్టుల సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల జీవితాలతో రేవంత్ సర్కార్ చెలగాటం

నష్టపరిహారం చెల్లించి పనులు పునః ప్రారంభించాలి

మాజీ స్పీకర్ మధుసూదనా చారి

భూపాలపల్లి బ్యూరో జనవరి 11 (ప్రజా జ్యోతి) రైతుల జీవితాలతో రేవంత్ సర్కార్ చెలగాటం ఆడుతుందని నష్టపరిహారం చెల్లించిన తర్వాతే కెనాల్ పనులను పున ప్రారంభించాలని మాజీ స్పీకర్ మధుసూదనా చారి అన్నారు. శనివారం రోజున మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌తో కలిసి చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన కెనాల్ పనులతో తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన చేస్తున్న రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మహాదేవపూర్ ప్రాంత రైతులు ఏం పాపం చేశారని తమకు నష్టపరిహారం అందలేదని అన్యా యం జరుగుతోందని మొరపెట్టుకుంటే పోలీసులతో ఇంత దౌర్జన్యం చేస్తారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రైతులు ఆందోళనలు చేసే పరిస్థితికి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సింది పోయి ముఖ్యమంత్రి ఈ ప్రాంత మంత్రి నియంతృత్వ వైఖరి కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే చిన్న కాలేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు ఆ విషయంలో విపులమయ్యారని పుట్ట మధుకర్ ఎద్దేవా చేశారు. ఆనాడు పెద్ద కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం తక్కువ వస్తుందని ఎక్కువ ఇప్పిస్తామంటూ మేనిఫెస్టోలో చెప్పిందని కానీ ఈనాడు చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అసలు పరిహారం అందలేదని రైతులు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇప్పించిన తరువాతనే పనులు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

కాలేశ్వర దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

కాళేశ్వరం జనవరి11(ప్రజాజ్యోతి): పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర దేవస్థానం క్యాలెండర్ ని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం ఆవిష్కరించారు.హైదరాబాద్ సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, ఆర్ జె సి రామకృష్ణారావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవస్థానం ఈవో మారుతి, సూపర్డెంట్ శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకుల పనకంటి ఫణీంద్ర శర్మ లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసిన నేతన్నలు

టేకుమట్ల జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్ : టిపిసిసి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకన్న పిలుపుమేరకు టేకుమట్ల మండల చేనేత సహకార సంఘం అధ్యక్షులు మాచర్ల మహేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం ఏర్పాటు చేయగా. ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు ఆడెపు సంపత్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తెలంగాణ నేతన్న పొదుపు పథకం, నేతన్న భరోసా పథకం,భద్రతా పథకం, జీవో నంబర్ 3 ద్వారా 163 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.చేనేత కార్మికులకు ఇంత మంచిపథకాలు ప్రకటించినందుకు ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,చేనేతశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు, చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్ కు,స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకి తెలంగాణ చేనేత కార్మికులపక్షానప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల చేనేత సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జెన్ కోలికేటిపిపి టీఈఈ 1104 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

గణపురం ప్రజాజ్యోతి జనవరి 11: చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపిలో శనివారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య. ప్రధాన కార్యదర్శి జిఎస్.కనకరాజు ల ఆధ్వర్యంలో 1104 యూనియన్ డైరీ క్యాలెండర్ లను కే టిపిపి సిఈ సిహెచ్ ప్రకాష్ ఎస్ ఈ లు ఐవిల్.కోటేశ్వర్ రావు. పీవీవీ. మురళీ మోహన్ వేంకటేశ్వర రావు రామకృష్ణ ముత్యాల రావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెన్ కో ఉపాధ్యక్షులు వంగ. కుమారస్వామి. వర్కింగ్ ప్రెసిడెంట్ తుల. శ్రీనివాస్. కోశాధికారి సంపత్ కుమార్. అడిషనల్ సెక్రటరీ.దొడ్డ. అనంత రామయ్య. పాతూరి. తిరుపతి. దవర్ల. సురేష్. రవీంద్ర చారి. జెలెందర్. మేకల. రమేష్. ముమీన. అనిత. సరస్వతి. వసంత. చంద్రమౌళి.ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన బిజెపి నాయకులు

టేకుమట్ల జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్ : మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడాకారులకు బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ దుగ్యాల రామ్ చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ అంకుషాపూర్ యువకులకు, క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మంత్రులు, కోమటిరెడ్డి, తుమ్మల, ఉత్తమ్ ల పర్యటన

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నేడు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించనున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ లోని నివాసం నుంచి బయలుదేరి 10.30 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కురు మండలం చేరుకొని రక్తదాన శిబిరం ప్రారంభించడంతో పాటు దత్తప్పగూడెం గ్రామంలో క్రీడాపోటీలను ప్రారంభిస్తారు.అనంతరం మోత్కురునుంచి బయలుదేరి మ. 12.00 గంటలకు నల్లగొండలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయనికి చేరుకుంటారు. 12.05 ల నుంచి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 01.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై సమీక్షిస్తారు. కలెక్టరేట్ రివ్యూ సమావేశం అనంతరం నల్గొండ నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకుంటారు.

జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కి నివాళులు

ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం న్యాయం చేయాలి
హత్య చేసిన వారిని వెంటనే ఉరి వేయాలి
చట్టాలు అమలుకు నోచుకునేలా చర్యలు తీసుకోవాలి
నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులిమామిడి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదె రమేష్

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ లో నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ కి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళు లర్పించారు. నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులిమామిడి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదె రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల చేతిలో అతి పాశవికంగా,

కిరాతకంగా హత్య చేయబడ్డ ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం న్యాయం చేయాలని ఆ హత్య చేసిన వారిని వెంటనే ఉరి వేయాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలుకు నోచుకునేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రవి,వెంకట మధు, ఓడపల్లి మధు,బోగరి రామకృష్ణ, హరి,నవీన్,కత్తులు యాదగిరి,శ్రీనివాస్,శ్రీనివాస్ ఫోటో గ్రాఫర్, శోభన్ బాబు,చింత యాదగిరి,రెడ్డిపల్లి యాదగిరి,రాములు,చారి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నిక లకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, జనవరి 11, (ప్రజాజ్యోతి):
రానున్న స్థానిక సంస్థల సర్పంచ్. ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలనీ మండల పార్టీ

అధ్యక్షుడు తాటికొండ సీతయ్య శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ.. గత సంవత్సరకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు.మరోసారి మోసం చేసి స్థానిక ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి రైతు భరోసా రూ.12000 ఇస్తామని నాటకాలు చేస్తుందని అన్నారు. మరోసారి ప్రజలు మోస పోకుండా కాంగ్రెస్ పార్టీకి తగిన శాస్తి చేసే విధంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టిపల్లి శ్రీశైలం యాదవ్,దొంగరి శ్రీనివాస్,గాజుల యాదగిరి,కొండగడుపుల నాగయ్య, అంగోత్తు నరేష్, మట్టిపల్లి వెంకట్, మల్లెపాక రాములు,గుడిపాటి వీరయ్య, గోపగాని శ్రీనివాస్,గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు,తో పాటు అన్ని గ్రామాల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జీపీ వర్కర్లు

తుంగతుర్తి, జనవరి 11, (ప్రజా జ్యోతి):
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినెల 1వ తేదీన గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు అందజేస్తామని చేసిన ప్రకటనతో తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్లు శనివారం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు గ్రామపంచాయతీలో పని చేస్తున్న మాకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు వేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలు నెట్టుకొస్తున్న మాకు ఈ విధంగానైనా తారీకు జీతాలు రావడం మా కుటుంబాలకు ఎంతో ఊరట కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్లు కుశలవాచారి, చిటుపాక వెంకటేశ్వర్లు, తునికి రాములు, సింగల్ రావు, ఆకారపు వెంకన్న, గుగులోతు సుమన్, కొండగడుపుల రవి, జలగం సైదులు, కొండ వెంకన్న, వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి "సంబరాలకు" వేళాయే..!

ముస్తాబైన పల్లె సీమలు

దేశ, విదేశాల నుంచి స్వగ్రామాలకు తరలివస్తున్న జిల్లా వాసులు
మొదలైన డూడూ బసవన్నల విన్యాసాలు
హరిలో రంగ హరి అంటూ హరిదాసుల కీర్తనలు
రంగవల్లులతో కళకళలాడుతున్న ముంగిళ్లు
పల్లె బాట పడుతున్న ప్రజలు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

ముస్తాబైన పల్లెలు...

జిల్లాలో పల్లెలు సంక్రాంతి పండగకు చకచకా

ముస్తాబవు అయ్యాయి. ఇప్పటికే ఇంటింటా పలకరిస్తున్న బసవన్నలు.. హరిదాసులు,. కొమ్మదాసరులు.. ఉషోదయ వేళ వారి కీర్తనలు.. పాడగడ్డలు.. బసవన్నల కాలికి కట్టిన మువ్వల శబ్దాలు.. డోలు సన్నాయి వాయిద్యాలు, వీనుల విందు చేస్తున్నాయి. ముంగిట ముత్యాల ముగ్గులు... నోరూరించే పిండి వంటలు.. కొత్త జంటలు.. బంధుమిత్రుల సందళ్లు... సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇంటా ఆనందోత్సహం తాండవిస్తోంది. జిల్లాలో ఎక్కడ చూసినా పండగ సందడి వాతావరణం నెలకొంది.

సంతోషాల లోగిళ్లు..

నగరాలలో ఉన్న కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పండగకు వచ్చేటప్పుడు మీతోపాటు మీ స్నేహితులను కూడా తీసుకురండిరా.. అంటూ జిల్లా వాసులు వారి పిల్లలకు ఆప్యాయంగా అనుమతులు ఇచ్చేశారు. పండక్కి వచ్చే అతిథుల కోసం పల్లెల్లో అన్ని ఏర్పాట్లు చకచకా చేసేస్తున్నారు. భోగి మంటలు వేయడానికి పీడకల దండలు గుచ్చుతున్నారు. పాత ఎద్దుల బండి చక్రాలకు అందంగా రంగులేసి పెడుతున్నారు. సంప్రదాయ వంటకాలు అరిసెలు, పాకుండలు తయారీ పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంలో ఎక్కడ చూసినా సందడే సందడి నెలకొంది. ఇప్పటికే పండగ వేళ సొంతూళ్లకు ఒక్కొక్కరుగా రావడం ప్రారంభమైంది.

రైళ్లు.. బస్సులు ఫుల్

ఉపాధి, ఉద్యోగాల కోసం సుదూర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు పండగకు వచ్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ప్రత్యేక బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ప్రత్యేక బస్సులు హైదరాబాద్ నుంచి జిల్లాకు.... సంక్రాంతి తరువాత ఇక్కడి డిపోల నుంచి హైదరాబాద్ కు సర్వీసులు నడుపుతున్నట్టు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. మరికొందరు. తమకు ఉన్న సొంత వాహనాల ద్వారా పల్లెలకు ప్రయాణమవుతున్నారు.

డూడూ బసవన్నలకు డిమాండ్..

గంగిరెద్దుల వారికి డిమాండ్ వచ్చింది. ఇప్పటికే ఊదూరా తిరుగుతూ సందడి ప్రారంభించారు. సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పలు కళాశాలలు, పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. దీంతో హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలను రేపటి తరం విద్యార్థులకు పరిచయం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

మంచుతెరల మాటున లేలేత భానుడి కిరణాలు పుడమిని ముద్దాడక ముందే కొత్తకాంతులు పంచే భోగిమంటలు. హరినామ స్మరణలతో హరి దాసుల కీర్తనలు.. డూడూ బసవన్నల సయ్యాటలు.. ముంగిళ్లల్లో ముగ్ధమనోహరమైన రంగవల్లులు... నోరూరించే నవగాయ పిండివంటలు.. బంధుమిత్రుల సందళ్లు.. వెరసి ప్రతి ఇంటా సంక్రాంతి శోభ ముందే వచ్చేసింది. ప్రతిఒక్కరిలో పండుగ ఉత్సాహాన్ని నింపుతోంది. మరోవైపు కోడి పందాలు, ప్రభల తీర్థాలు, ఎడ్ల పందాలు, ఆటల పోటీలకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సంక్రాంతిని ఉత్సాహంగా జరపుకునేందుకు ఊరూరూ ఉత్సాహంగా ముస్తాబవుతుంది. దేశ విదేశాలలో ఉన్నవారు సైతం సాంప్రదాయ సంక్రాంతి పండుగ కోసం తరలివస్తున్నారు. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి కోసం ప్రజలందరూ పల్లెబాట పడుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న గంగిరెద్దులవారితో పాటు కొమ్మదాసరి వారు, హరిదాసులను ఆ వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. పల్లెల నుంచి నగరాలు,

పట్నాలకు వచ్చి వారి కీర్తనలు, డూడూ బసవన్నల ఆటపాటలతో సందడి చేస్తున్నారు.

పల్లెల్లో కొత్త కళ..

పల్లె సీమలు కొత్త కళ సంతరించుకుంటున్నాయి. అన్నదాతలు పంట ఇంటికి చేరడంతో ఆనందోత్సాలతో సంక్రాంతి సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కాగా గతంలో వీధి వీధి తిరిగే హరిదాసులు ఈసారి సరికొత్తగా మోటార్ సైకిల్ పై వస్తూ దీనికితోడు హరిలో రంగ హరి అంటూ స్టీరియోల్లో మోత మోగిస్తున్నారు. యువతుల రంగవల్లులతో పల్లెటూళ్లు సరికొత్త అందాలను పంచుతున్నాయి. ఇప్పటికే చాలామంది వారి ఇళ్లకు రంగులు, సున్నాలు వేసే పనుల్లో బిజిబిజీగా ఉన్నారు. మరికొందరు పిండివంటలు తయారుచేస్తూ సంబరాలకు సిద్ధమవుతున్నారు. అన్నదాతలు సైతం కాడెడ్లకు.. ఎడ్ల బళ్లకు ఎంతో ముచ్చటైన అలంకారాలు చేస్తున్నారు.

పశువుల మెడలకు మువ్వల దండలు.. బళ్లకు రంగురంగుల పువ్వులు, గంటలతో కూడిన తాళ్లు అలంకరిస్తున్నారు. మరోవైపు ఇళ్ల ముందు అలంకరణకు.. పక్షుల ఆశీస్సులు కోరుతూ కట్టే ధాన్యపు కుచ్చులు సిద్ధం చేస్తున్నారు. వచ్చే భోగి పండగ కోసం అందినంత మేర పిడకలకు ఆవాసమయ్యాయి, చెట్ల మానులు వీటితోపాటు పాత ఇంటి గోడలు సైతం ఆవు పిడకలతో నిండిపోయాయి. ఈ ఏడాది నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ఏటా ఒకసారి వచ్చే పండుగను అప్పోసాప్పో చేసైనా ఘనం గా నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలి

19 నుండి గ్రామాలలో గ్రామసభ లు, టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలి పథకాలపై పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేస విస్తృత ప్రచారం చేయాలి
25 లోగా జిల్లా ఇన్చార్జి మంత్రి చే లబ్ధిదారుల జాబితాకు ఆమోదం
26 నుండి పథకాలను అమలు
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
కలెక్టర్ల సమావేశంలో పథకాల అమలుపై సిఎం నిర్దేశించిన ఆదేశాలను అధికారులకు వివరించిన కలెక్టర్
పథకాల అమలుపై నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన సమావేశం

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పై పథకాల సంసిద్ధత, కార్యాచరణ ప్రణాళిక, పథకం ముఖ్య ఉద్దేశాలు, విధివిధానాలు, తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలతో సమావేశం నిర్వహించారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు,రాష్ట్ర స్థాయి అధికారులతో హైదరాబాద్ లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయా పథకాల అమలుపై నిర్దేశించిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న పథకాలలో రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే ప్రతి సంవత్సరం ఎకరాకు 12 వేల రూపాయలు ఇవ్వడం

జరుగుతుందని, భూభారతి (ధరణి పోర్టల్)లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపు, వ్యవసాయ యోగ్యం కానీ భూములను నిర్ధారించే పద్ధతి వివరాలను కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా విడతకు 6000 రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నమోదైన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబం, ఈ పథకం కింద జాబ్ కార్డు కలిగి ఉండి, 2023- 24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన వారు అర్హులని తెలిపారు. మరో పథకం కొత్త రేషన్ కార్డులకు సంబంధించి గ్రామ, మున్సిపల్ పట్టణ స్థాయిలో నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఎంపీడీవోలు, పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లకు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని, వన్ స్టేట్ వన్ రేషన్ కార్డు పద్ధతిలో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక రేషన్ కార్డులో మాత్రమే ఉండేలా ప్రభుత్వం ఆదేశించిందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి స్థలం ఉండి ఇల్లు లేని వారు, దారిద్ర రేఖకు దిగువానున్న వారు, అద్దె ఇండ్లలో నివాసం ఉండేవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందులో వితంతువులు, భూమి లేని వ్యవసాయ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నాలుగు పథకాల అమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ఈ పథకాల అమలుపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన నేడు ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

నాలుగు పథకాల అమలుకు గ్రామ, మున్సిపల్ వార్డు స్థాయిలో బృందాలను ఏర్పాటు చేయాలని, బృందాలు ఈ నెల 15 లోగా క్షేత్రస్థాయి పరిశీలన షెడ్యూల్ ని రూపొందించాలని, 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని, ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని, అదే సమయంలో అన్ని పథకాల కింద గ్రామసభలలో ఆమోదించిన లబ్ధిదారుల జాబితాలను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని, 25 లోగా జిల్లా ఇన్చార్జి మంత్రి చే లబ్ధిదారుల జాబితాను ఆమోదం తీసుకుని, 26 నుండి పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పై కార్యాచరణను దృష్టిలో ఉంచుకొని గ్రామసభల షెడ్యూల్ జాబితాను వెంటనే తయారుచేసి సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశించారు. అలాగే ఈ నెల 19 నుండి గ్రామాలలో గ్రామసభ షెడ్యూల్స్ పై టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని, గ్రామసభల షెడ్యూల్ తో పాటు, పై పథకాలపై జిల్లా, మండల స్థాయిలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ సభల్లో చేసిన తీర్మానాలు, జాబితాలను జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ పై నాలుగు పథకాలపై రూపొందించాల్సిన షెడ్యూలు, బృందాల ఏర్పాటు, గ్రామ సభల నిర్వహణ, అందుకు తగ్గ ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు. రైతు భరోసా విధివిధానాలను వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, నూతన రేషన్ కార్డులపై జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల పై గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ తదితరులు వివరించారు. ఈ సమావేశానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

ఆదివాసీలతో కాంగ్రెస్ పార్టీకి పేగుబంధం

-ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై బాధ్యత నాదే
-తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

నిడమనూరు,జనవరి 11(ప్రజాజ్యోతి):
ఆదావాసీలతో కాంగ్రెస్ పార్టీకి పేగు బంధం ఉందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.ఇందిరమ్మ రాజ్యం రావడంతోనే తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేసుకోగలిగామని ఈ విషయాన్ని మీరంతా వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా ఖర్చు చేసే బాధ్యత నాది అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ఖర్చులు చేస్తున్నారా లేదా అనే అంశంపై ఇప్పటికే అధికారుల నుంచి నివేదిక కోరామన్నారు. నివేదికలు వచ్చాక పక్కాగా అమలు చేసే బాధ్యత ఈ ప్రభుత్వానిదన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడంతోనే తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేసుకోగలిగామన్నారు.ఈ విషయాన్ని మీరంతా వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. శనివారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లో ఆదివాసీ సాధికారత శిక్షణ ముగింపు కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆదివాసీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం

ఎన్నో చట్టాలు తెచ్చింది. వాటిని అమలు చేయించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో హక్కులతో పాటు మా స్వేచ్ఛను కోల్పోయామని రాష్ట్ర ప్రజలు కోరి ఈ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. మీరే ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలన్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం ఇండ్ల పంపిణీ బంద్ చేశారు. కానీ మేము మళ్లీ ప్రారంభిస్తున్నామన్నారు. అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీలకు అదనంగా మరో రూ.1 లక్ష ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గిరిజన ఆదివాసులు అడవులను తమ తల్లిగా భావిస్తూ జీవనం సాగిస్తున్నారు. వలస పాలకులు, గిరిజనులపై ప్రేమలేని వ్యక్తులు అడవుల నుంచి గిరిజనులను దూరం చేసే ప్రయత్నం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారికోసం తెచ్చిన చట్టాలను అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం మిగతావారితో పాటు గిరిజనులు పోరాటాలు చేసి ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు.ఈ దేశంలో హక్కుల కోసం పోరాటం చేయడానికి కావాల్సిన ధైర్యం, స్వేచ్ఛను ఇచ్చింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. గిరిజనుల కోసం తీసుకువచ్చిన చట్టాలు ఇప్పటికీ ఆశ్చర్యం వేస్తుందన్నారు. వాటిని అమలు చేసుకోలేకపోతే అది మన దౌర్భాగ్యం అవుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి అనేక శిక్షణ తరగతులను నిర్వహిస్తూ.. 2026 నాటికి 20 వేల మంది సైనికులను తయారు చేస్తామన్నారు.బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ జనాభాకు తగ్గకుండా 10 శాతానికి తగ్గకుండా నిధుల కేటాయింపులు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారే తప్ప వాటికి మౌలిక సదుపాయాల కల్పన విషయాలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి తండాలో పంచాయతీ భవనం, స్కూల్ బిల్డింగ్, అంగన్ వాడీ కేంద్రాలను నిర్మిస్తామన్నారు. వైద్యసదుపాయానికి సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. వచ్చే నెల నుంచి లబ్ధిదారులకు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. 2029లో కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాహుల్ గాంధీ, ప్రధాని కాబోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీలు, గిరిజనులకు సముచిత స్థానం ఉంటుందన్నారు. బడుగులు బలహీన వర్గాల హక్కుల కోసం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నాగిరెడ్డిపేట్,జనవరి11(ప్రజాజ్యోతి): మండలంలోని గోలి లింగాల గ్రామానికి చెందిన దుందిగల్ల నర్సింలుకు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడంతో మంజూరైన చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రాంరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య,క్రమశిక్షణ సభ్యులు రాంచంద్ర రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,మైనారిటీ ప్రెసిడెంట్ ఇమామ్ నాయకులు ఫారుక్,సాయగౌడ్ సంజీవులు, వసురం, సాయిలు, షాహీద్ పాషా,మధు,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,ఆయా గ్రామాలక్రీడాకారులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలు బడిలో ఉండాలి

కామారెడ్డి బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి): బయట పిల్లలు బడిలో ఉండాలని ఎంపీ పి ఎస్ తలమడ్ల ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ గౌడ్ అన్నారు. బడి బయటి పిల్లల సర్వే లొ భాగంగా ఎంపీపీ ఎస్ తలమడ్ల ఉపాధ్యాయులు పౌల్ట్రీ ఫారం ను సందర్శించి బడికి దూరమైన 20 మంది విద్యార్థులను గుర్తించి వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఎంపీపీస్ తలమడ్ల పాఠశాలలో చేర్పించడం జరిగింది.విద్యార్థులను పాఠశాలలో చేర్పించడానికి సహకరించిన పౌల్ట్రీ ఫారం డిజిఎం సుధాకర్ రెడ్డి , మేనేజర్ ఓబులేషకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమం లో పాఠశాల రమేష్ కుమార్ గౌడ్ ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్ %జ్రా% లు శ్రీ లింగం మరియు సాయిరెడ్డి పాల్గొన్నారు .

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి): రామారెడ్డి మండలం బట్టు తండా గ్రామం లో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి రామారెడ్డి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రామావత్ రవీందర్ (28) శుక్రవారం మధ్యాహ్నం గ్రామంలో గల దామర చెరువు లో చేపల వేటకు వెళ్ళాడు ప్రమాదవశాస్తూ నీటిలో మునిగి చనిపోయినాడు స్థానికులు జాలర్లు శుక్రవారం మధ్యాహ్నం నుండి మృతదేహం కోసం గాలించగా శనివారం మధ్యాహ్నం లభ్యమైంది. అతనికి ఇద్దరు భార్యలు పెద్ద భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని స్థానిక ఎస్సై నరేష్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు

నాగిరెడ్డిపేట్, జనవరి11(ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రోత్సాహంతో సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని ఎంచుకోకుండా క్రీడల్లో రాణించవలసిన అవసరం ఎంతైనా ఉందని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వానికి ఉపయోగపడతాయని యువకులు సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడతాయని స్నేహపూరితమైన సంబంధాలు మెరుగుపడతాయని ఉద్దేశ్యంతో ఈ క్రీడాపోటీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 జట్లు పాల్గొంటున్నాయని ఈ క్రీడలు మూడు రోజులు పాటు కొనసాగుతాయాని 14 వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుందని వారు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా 7777/-రూ.రెండవ బహుమతిగా 5555/- రు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య,క్రమశిక్షణ సభ్యులు రాంచంద్ర రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,మైనారిటీ ప్రెసిడెంట్ ఇమామ్ నాయకులు ఫారుక్ ,సాయగౌడ్ సంజీవులు,వసురం,సాయిలు,షాహీద్ పాషా,మధు,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

గుంతలు తీశారు .. డ్రైనేజీ నిర్మాణం మరిచారు

నాగిరెడ్డిపేట్, జనవరి11(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా చేస్తున్నారు. దీంతో ప్రధాన రహదారుల్లో వ్యాపారం చేసుకొనే వ్యాపారులు చాల ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డు పక్కకే ఉన్న దుకాణాల వద్ద నెల క్రితం డ్రైనేజీ కాలువ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు గుంతలు తీశారు. అయితే గుంతలు తీసిన చోట డ్రైనేజీ కాలువ పనులు చేయకుండా వదిలేశారు. డ్రెయినేజీ కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో కస్టమర్లు దుకాణాలకు రాకుండా వీలు లేకుండా పోయింది. గుంతలు తీసీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో వ్యాపారాలు పూర్తిగా నిలిచిపోయాయని దుకాణ యాజమాన్యులు వాపోతున్నారు. డ్రెయినేజీ కాలువలు కోసం గుంతలు కూడ 09 అడుగుల లోతు తీశారని, ప్రమాదవశాత్తు ఎమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు, వ్యాపారులు అంటున్నారు. గుంతలు తీసిన చోట పనులు పూర్తి చేస్తే అటు వ్యాపారులకు, ఇటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కాని కాంట్రాక్టరు చేసే పనులతో అందరూ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ కాలువలు కోసం గుంతలు తీసిన చోట క్రమ పద్ధతిలో పనులు చేసి వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చేసే బాధ్యత అధికారులు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కొత్త సంక్షేమ పథకాల క్షేత్ర పరిశీలన జాబితా తయారీ

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి): రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన, జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా కార్యక్రమం క్రింద ఈ నెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. గుట్టలు, రోడ్లు, నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములన పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర పర్యటన చేసి డేటా సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసిన డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. ఆధార్ నెంబర్ మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారు, గతంలో రేషన్ కార్డుల కొరకై దరఖాస్తు చేసుకున్న వారి డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారు. తుది నిర్ణయం గ్రామ, వార్డు సభలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే రేపటి లోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్ లు 5% సూపర్ చెక్ చేయాలని అన్నారు. ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం జరుగుతుందని,ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, %ణ% శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లిలో కీర్తి శేషుల కాసర్ల శివ రాజయ్య, జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రారంభించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి): రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డిపేట గ్రామంలో పి. పెంటవ్వ కు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రామారెడ్డి మండలం మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సాగౌడ్, రెడీయా నాయక్,శంకర్ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా కార్యకర్తల సమావేశం

రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి): రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ మహిళల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో భాగంగా ఎల్లారెడ్డి నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.రామారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్,సాగర్,విలేజ్ అధ్యక్షుడు నరేంద్ర మొలిగే ఏఎంసీ డైరెక్టర్ సత్యం, విలేజ్ సభ్యులు సుద్దాల బాల్రాజ్, జగన్, ఆరుట్ల శంకర్, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. సమావేశంలో స్థానికని నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అరుణ మహిళ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

ఇంటింటా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం

రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రం లోని ఆయా బూతుల వారిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటా గడపగడపకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజలకు చేరువలో అర్థమయ్యే విధంగా ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో అందే విధంగా కృషి చేయడానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, రవీందర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు నామాల శంకర్, రామస్వామి, నామాల శ్రీను, శ్రీశైలం, జెసిబి శేఖర్, సిహెచ్ కిషన్, గోపి, హెూలీ మామ, గంగరాజం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నామినేట్ పదవుల యుద్ధం నాయకుల తాపత్రయం..?

- సర్పంచ్, ఎంపీటీసీ, నామినేటెడ్ పదవులకు పెరుగుతున్న పోటీ

- అధికార పార్టీ కాంగ్రెస్ లో బడా నాయకుల హవా

- ఎమ్మెల్యే కు "దోస్తీ"ల వెల్లువ.?

- జోరుగా హుషారుగా కాంగ్రెస్ ఆశావాహులు..?

రామారెడ్డి జనవరి 11 (ప్రజా జ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో అంకితభావంతో పనిచేశాను హై హై నాయకా అంటూ గెలుపు కోసం కృషి చేశాను అనుకున్న ఫలితం వచ్చింది. మరి నాకేటి.. అంటూ నేతల సందడి మొదలైంది.సర్పంచ్ పదవీకాలం ముగుస్తుండడం, రానున్న ఏడాదిలోనే ఎంపీటీసీ, కౌన్సిలర్ ఎన్నికలు కూడా వస్తుండడం, మరోవైపు నామినేటెడ్ పదవులు లక్ష్యంగా గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయి నేతలు అడుగులు ముందుకు వేస్తున్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ద్వారా తమ పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.అని సమాచారం.ఒక్కసారిఈ కొంగొత్త సందడికి తెర తీస్తే.!

విజయ ప్రయత్నాలు చేశాం!

అసెంబ్లీ ఎన్నికలలో గ్రామీణ స్థాయి నుంచి ప్రతి నాయకుడు కాంగ్రెస్ గెలుపు కోసం తన వంతు ప్రయత్నం చేశాడు. అందుకే గ్రామాలు మొదలు కొని పట్టణం దాకా ప్రతి చోట కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ కనిపించింది.

గ్రామీణ స్థాయిలో ఉన్న సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, మాజీలు, అలాగే ఓటు బ్యాంకు ఉన్న నాయకులు, ఆశావాహులు, పురపాలికలో మాజీ కౌన్సిలర్లు ఇలా ప్రతి ఒక్కరు పార్టీ విజయం కోసం తమ కోసం కృషి చేశామని సీనియర్ నాయకుల గొంతెమ్మ కోరికలు.ఎమ్మెల్యే కూడా అందరిని ఒక తాటి మీదకు తెచ్చి ముందుకు నడిపించాలని తాపత్రయం. పార్టీ కోసం పని చేస్తే అధికారంలోకి వచ్చేది మనమే కాబట్టి అందరికీ భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు.అని ఆశావాహులు ఆశపడడంలో సందేహం లేదు.

దీనితో ఎన్నికలు విజయ

వంతంగా ముగిసిన నేపథ్యంలో సహజంగానే అధికార పార్టీ మీద ఒత్తిడి కారణంగా పదవుల కోసం ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షిణలు చేసేందుకు నాయకులు పెద్ద ఎత్తున ముస్తాబయ్యారు.

మొదలైన 'పంచాయతీ'..?

ప్రథమంగా ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు పావులు కదుపుతున్నారు. సర్పంచ్ ఎన్నికల పదవీకాలం ముగుస్తుండడంతో ఎన్నికల శంఖారావం మోగుతుంది. అని గ్రహించిన గ్రామీణ నాయకులు తాము ఆశించిన పదవుల కోసం ఎమ్మెల్యే మీద ఒత్తిడి తెచ్చేందుకు,సిద్ధమవుతున్నారు.అలాగే నామినేటెడ్ పదవులు , ఇతర పదవులకు కూడా పోటీ మొదలైంది. అయితే ఒక్కరే రంగంలో ఉన్నచోట ఎలాంటి సమస్య లేదు. కానీ కొన్ని చోట్ల ఒకే పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతుండటం అధికార పార్టీలో సమస్యగా కనిపిస్తుంది.

ఆశవాదులలో బుజ్జగింపులు..!

వీరిని బుజ్జగించి దారికి తీసుకురావడం అనేది పార్టీకి సమస్యగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే కొంత మంది పేరు ఉన్న నాయకులు ఇతర పార్టీల నుంచి బయటకు వచ్చి అధికార పార్టీలో నుంచి మద్దతు పొందేందుకు చూస్తున్నారు.దీనితో ఇప్పటి దాకా పార్టీకి సేవలు అందించిన నాయకులు భయపడుతున్నారు. ఎన్నికల కల్లా పోటీదారుల సంఖ్య మరింత పెరిగే అవకా శం కనిపిస్తుంది. మరి అధికార పార్టీ దీనిని ఎలా తట్టుకుంటుందో, రంగంలోకి ఎవరిని దించుతుందో అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

తగ్గేదేలే నామినేటెడ్ పదవి కావాలి..!

దీనితో పాటు సహజంగా కాంగ్రెస్ పార్టీలో కూడా పోటీ లేకపోలేదు. ఆ పార్టీ నుంచి కూడా ఆశావాహులు ఇప్పటినుంచి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మరోవైపు ఆ పార్టీ నాయకులు కూడా ఎలాగైనా సర్పంచ్ స్థానాలను దక్కించుకొని తమ ఉనికిని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.ఎందుకంటే గత రెండు ఎన్నికల్లో సర్పంచ్ స్థానాలను అత్యధికంగా ఆ.. పార్టీయే నిలబె ట్టుకుంది. ఈ విడత కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని కసితో నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో ప్రత్యర్థుల ద్వారా కాంగ్రెస్ కు గట్టి పోటీ అయితే తప్పదు.

గెలుపు గుర్రాల ఎంపిక..!

ఇలాంటి సమయంలోనే గెలుపు గుర్రాలను ఎంపిక చేయాలా, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి అవకాశం ఇవ్వాలా అన్న సవాలు అధికార పార్టీకి తప్పదు. మరి దీనిని అధికార పార్టీ ఎలా ఎదుర్కొంటుందో, అత్యధిక స్థానాలలో ఇలా జెండా పాతుతుందో అన్నది చూడాలి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలకు సవాలుగా మారనుందా..? నామినేటెడ్ పదవుల వ్యూహ ప్రతి వ్యూహాలు ఎలా ఉంటాయి అన్నది ప్రస్తుతం ఆసక్తిని రేపుతున్న అంశం. అదేవిధంగా ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో దుమ్మురేపిన ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేల అండదండలు చూసుకొని రెచ్చిపోతున్న కార్యకర్తలు కొందరు ఎమ్మెల్యేల అండదండలుల పై అనుచరులు చాలామంది గ్రామాల్లో ఆశలు పెట్టుకుని కళ్ళల్లో ఒత్తులు వేసుకొని దిగులుగా చూస్తున్నారు. పార్టీ కోసం కష్టపడిన ఆశావాహులు కామారెడ్డి జిల్లాలో నామినేటెడ్ పదవుల కోసం సిద్ధమవుతున్న వారు. ఈ సీనియర్ నాయకులు జిల్లాలోని నామినేట్ పదవుల కోసం ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

జనవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

చిన్నకోడూర్ ,జనవరి 11 (ప్రజా జ్యోతి): మండల పరిధి కిష్టాపూర్ గ్రామంలోని జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు శని వారం రోజు నిర్వహిం చారు. ఈ సందర్భంగా జన వికాస ప్రతినిధి సు జాత మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి హాస్పిటల్ సౌజన్యంతోను ఉచిత కంటి పరీక్షలు నిర్వ హించి 100 మందికి గను కంటి అద్దాలు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పం చ్ కవిత, పంచాయతీ కార్యదర్శి, కారోబరి అన్నందాస్ విఠల్ ,బాల వికాస ప్రతినిధులు అన్నమీరి,లక్ష్మీ,సరిత తదితరులు పాల్గొన్నారు.

కాలయాపన వద్దు వర్గీకరణ ముద్దు

ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్

సిద్దిపేట ప్రజాజ్యోతి : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చలో హైదరాబాద్ మాదిగల మహాగర్జన సభను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. ప్రెస్ క్లబ్ లో శనివారం మాదిగల మహా గర్జన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబీసిడి వర్గీకరణ చేయకుండా ఉద్యోగం నియామకాలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 12 లక్షల రూపాయల అభయ హస్తం పథకం అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరున ఇస్తున్న ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకే అంటే ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లోని డప్పు చెప్పు వృత్తిదారులకు 4000 రూపాయలు పెన్షన్ ప్రకటించాలి. అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. మాదిగ చర్మకారుల లీడ్ క్యాప్ భూములను పరిరక్షించి నిధులు మంజూరు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిద్ధిని రాజ మల్లయ్య మాదిగ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంబాయి వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ జిల్లా ఉపాధ్యక్షుడు జంగాపల్లి సాయిలు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా ప్రశాంత్ మాదిగ జిల్లా కమిటీ సభ్యులు దండు రాజు ముత్యాల దానియేలు, గజపాక ఎల్లన్న, రమేష్ , అశోక్ మాదిగ సుక్క మనోహర్ పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక "టీకాలు "తనిఖీ

మధిర ఆర్సి ప్రజా జ్యోతి : శనివారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బానోత్ కళా వతి బాయ్ ఆదేశాలు మేరకు జిల్లా సార్వా త్రిక వ్యా ధి నిరోధక టీకాలు పోగ్రామ్ అధికారి డాక్టర్ చంద్ నాయక్ చూ సన లు మేరకు జిల్లా వాక్సిన్ లా జీస్టిక్ మేనేజర్ చింతల వెంకట రమణ మండలం పరిధి లో పీహెచ్ సి దెందుకురు ఎర్యా రాయపట్నం %ఎ% కాలనీ అంగన్వాడీ కేంద్రం లో జరుగుతున్న మాత శిశు సంరక్షణ కార్యక్రమం లో భాగంగా నెల వారి నిర్వహించే వ్యాధి నిరోధక టీకాలు వేసే విధానం పరిశీలించరు.అదే విధంగా వాక్సిన్ నిల్వ చేసే కోల్డ్ చైన్ సిస్టం టీకాలు బాక్స్ ను తనిఖీ చేసి రికార్డు లు చూసి పలు చూసిన లు ఇచ్చారు హాజరు ఐనా తల్లులు (బాలింత లు, గర్భిణీ లు)కు సంపూర్ణ ఆరోగ్య విద్య బోధించరు.అదే విధంగా మధిర %ఎ% కాలనీలో వున్నా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో ఓల్డ్ %ఎ% కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శనివారం జరుగుగు తున్న నెల వారి వ్యాది నిరోధక టీకాలు కార్యక్రమం ను తనిఖీ చేసి సిబ్బంది కీ పలు చూసినలు ఇచ్చిన రు అనంత్ర కాలనీ లో బాలింత, గర్భిణీ లు గృహ లు సందర్శించి టీకాలు కార్డు లు తనిఖీ చేసినారు.ఈ కార్యక్రమం లో పీహెచ్ సి హెల్త్ సూపర్ వైజర్ లు గోవింద్, సుబ్బలక్ష్మి, సరోజినీ, లంకా కొండ య్య ఏఎన్ఎం లు వి విజయకుమారి, జె విజయలక్ష్మి, పీ సత్య వాణి,సిహెచ్ విజయకుమారి,అంగన్వాడీ లు ఆశ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టా విపంచి వీరాజీ జన్మదిన వేడుకలు

సత్తుపల్లి జనవరి11 ప్రజా జ్యోతి: సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల, ముద్దుల కుమార్తెల విపంచి విరాజి లా జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చిన్నారులకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు కమల్ పాషా, విజయ సారధి రెడ్డి, మట్టా చెన్నారావు, యూనిస్, మానుకోట ప్రసాద్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులున్నారు.

ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలి

రాష్ట్ర హైకోర్టు జడ్జి బి.విజయసేన్ రెడ్డి

చేర్యాల ప్రజాజ్యోతి : ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి మరియు జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి, ధూల్ మిట్ట మద్దూర్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు బాధ్యతగా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోలిస్తే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని. ఇప్పుడు పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తేనే ఈ ప్రాంతాల కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు.

ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉంది

జిల్లా ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జి సాయి రమాదేవి

జిల్లా ప్రిన్సిపాల్ %ఉ% సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అన్నారు ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాల్ లక్ష్మి హైకోర్టు జడ్జిని జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికారి సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ డిస్ట్రిక్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు, న్యాయవాదులు,న్యాయశాఖఉద్యోగులు,ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడీఓ, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఈ పథకాల అమలుకు బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే ఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు , మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను జాబితా నుంచి తొలగించి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అమలు చేయాలని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడత క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఈ జాబితాను అధికారులు జనవరి 15 లోగా ధ్రువీకరించి జనవరి 20 లోపు అభ్యంతరాలను స్వీకరించి జాబితా అందజేయాలని, గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఆ వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రికి అందించాలని, ఏ

గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది మంత్రి పరిగణ ప్రకారం నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

సిద్దిపేట ప్రజాజ్యోతి: పట్టణం లోని కాకతీయ టెక్నో హైస్కూల్ ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు విద్యార్థులు ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భోగి మంటలు, పాలు పొంగించడం, 20 రకాల పిండి వంటలతో ఎగ్జిబిషన్ నిర్వహించడం,కైట్ ఫెస్టివల్,గంగిరెద్దుల విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి,హౌరా!అనిపించి అబ్బురపరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ.. కాకతీయ టెక్నో హైస్కూల్ సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయని, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేసి,వారి నైపుణ్యాన్ని వెలికి తీసుకోవడం,మన సంస్కృతి సంప్రదాయాన్ని తెలపడం అభినందనీయమన్నారు. అలాగే భోగి మంటలు, కైట్ ఫెస్టివల్, ముగ్గుల పోటీలను తిలకించి,ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొని నగదు బహుమతులు గెలుచుకున్న మహిళలకు బహుమతులను అందించారు.

కాల్వల పేర్లతో రైతులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

- పాలాభిషేకాల పేరుతో హరీష్ రావ్ అనుచరుల డ్రామాలు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూర్ ,జనవరి 11 (ప్రజా జ్యోతి): అధికారంలో వున్నప్పుడు సోయి లేకుండా ఇప్పుడు అధికారం కోల్పోయాక కాలువల పేరు తో బిఆర్ఎస్ నాయకులు పాల అభిషేకల పేరుతో డ్రామాలడుతూ రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండిపడ్డరు. శనివారం రోజు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు 10 ఇండ్లు అధికారం లో ఉండి నియోజకవర్గం లో మండల పరిధిలోని కొచ్చాగుట్ట పల్లి, ఎల్లయ్యపల్లి, కొత్తపల్లి, కాసారంపల్లి, అల్లీపూర్, చెలకలపల్లి గ్రామ ల రైతు ల భూములు పరిహారం ఇవ్వకముందే దౌర్జన్యంగా గుంజుకొని అన్నపూర్ణ రిజర్వాయర్ నిర్మించి కాలువలు తవ్వకుండ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అనుచరులు అడ్డుకుంటూ ఉంటే అప్పుడు అధికారం లో వున్నా మాతి మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తమ అనుచరులు భూములు కోల్పోవద్దని డ్రామాలడుతూ కాలువలు తవ్వడం మరిచి ఇప్పుడు అధికారం పోగానే తమ అనుచరుల తో పాలాభిషేకలు చేపించుకోవటం సిగ్గుచేటన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ పక్షాన కాలువలు తవ్వి మండలం లోని అన్ని చెరువులకు నీరు ఇచ్చేవిధంగా ఉమ్మడి జిల్లా పెద్దలు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సిహా, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి .దృష్టికి తీసుకువెలుతామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపఅధ్యక్షులు సందబోయిన పరశురాం , సెక్రటరీ కోరిమి రాజు,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాకర్లపల్లిలో ఘనంగా ఓబన్న జయంతి వేడుకలు



సత్తుపల్లి జనవరి11 ప్రజా జ్యోతి: వడ్డెరలకు ఆరాధ్య దైవం అయిన రేనాటి సూర్యుడు స్వతంత్ర సమరయోధుడు, ఈస్ట్ ఇండియా లో బ్రిటిష్ వాళ్ళను గడగడలాడించిన ఓడ్డే ఓబన్న జయంతి వేడుకలను మండల పరిధి లోని కాకర్లపల్లి గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేనాటి ప్రాంతంలో పుట్టిన ఓబన్న అప్పట్లో ఈస్టిండియా కంపెనీ అధీనంలో,పాలేళ్లు జీతభత్యాల విషయంలో గొడవ కాగా, ఆ విషయాలలో ఓబన్న వాళ్లను ఎదిరించి ఘర్షణకు దిగారు. అదే ఘర్షణ చిలికి, చిలికి మొదలై క్రమేపి సాయుధ పోరాటాలకు దారి తీసింది. ఆ పోరాటం స్వతంత్రాన్ని సాధించేంతవరకు నిలిచిందని, సంచార జాతుల అందర్నీ ఒకటిగా చేసి,బ్రిటిష్ వారిపై విరోచితంగా పోరాడిన మహనీయుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వల్లెపు రాంబాబు,గుత్తి భాస్కరరావు,వల్లెపు రవి, తమ్మిశెట్టి గణేష్ బాబు, రమేష్,వల్లేపు శ్రీను తదితరులు ఉన్నారు.

చేర్యాలలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

చేర్యాల ప్రజాజ్యోతి : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల మండలంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు చేర్యాల లో దాదాపు 700 నుంచి 900 విద్యార్థులు చేర్యాల పట్టణంలో మండల కేంద్రంలో చదువుతున్నారని పోస్ట్మెట్ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అందుబాటులో ఉంటదని దానివల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వారు అన్నారు తక్షణమే ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకురావాలన వారు కోరారు ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డివిజన్ నాయకులు తాడూరు విక్రమ్ లెనిన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ముగ్గులు పోటీలు

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ రోజు స్థానిక శ్రీనిధి డిగ్రీ కళాశాలలోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినిలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. రంగవల్లులతో అలరించారు.ఈ సందర్భం కళాశాల చైర్మన్ వై అనిల్ కుమార్ నెహ్రూ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక .ఇది రైతుల పండగ .కొత్త ధాన్యం ఇంటికి వచ్చి రైతులందరూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా మా కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినిలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారని ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థినిలకు కన్సోలేషన్ బహుమతిని అందించామని పేర్కొన్నారు.అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి రమేష్,డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన పల్లెటూరి క్రీడాకారులు

–అభినందించిన తాండూర్ ఎమ్మెల్యే బిఎంఆర్

తాండూర్ జనవరి 11 ప్రజా జ్యోతి:–
తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఎమ్మెల్యే బీఎంర్ కప్ క్రీడా పోటీలలో

తాండూరు మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ పోటీలలో తృతీయ బహుమతిని సొంతం చేసుకున్నారు. తాండూరు పట్టణ శివారులోని గౌతమి మోడల్ స్కూల్ లో శనివారం రోజు వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తాండూరు మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే బిఎంఆర్ కఫ్ పోటీలలో భాగంగా వాలీబాల్ క్రీడా పోటీలలో తృతీయ బహుమతి సొంతం చేసుకోవడంతో విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యనాథ్, మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీలలో విద్యార్థులు తృతీయ బహుమతి పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో మండలానికి చెందిన పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

డీసీపీ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 11 (ప్రజా జ్యోతి) ఎల్బీనగర్ జోన్ డిసిపి సిహెచ్. ప్రవీణ్ కుమార్ ఆయన కార్యాలయంలో ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ తో కలసి ఆవిష్కరించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జ్యోతి దినపత్రిక నిత్య నూతనంగా వార్త కథనాలను ప్రచురిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటుందని,ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రజా జ్యోతి దినపత్రిక ముందుకు సాగుతూ వినూత్న కథనాలు ప్రచురిస్తూ ప్రజలందరికీ చేరువ కావాలని డీసీపీ ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు.

శభాష్ పోలీస్.. కానిస్టేబుల్ ఉదార స్వభావానికి ప్రజలు ప్రశంసలు

ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువ కావాలి
బాలానగర్ సిఐ నరసింహారాజు

బాలానగర్, జనవరి 11 (ప్రజా జ్యోతి) :
తమది కరుడు గుండెలే కావు.. ఆపద వస్తే ఆదుకునే మంచి మనసు అని బాలానగర్ పోలీసు కానిస్టేబుల్ ఒకరు నిరూపించారు. బాలానగర్ పేట్రోల్ వాహనం లో విధులలో ఉన్న కానిస్టేబుల్ కె. రవీందర్ ఉదార స్వభావానికి స్థానిక ప్రజలు శబాష్ అన్నారు. శనివారం ఉదయం విధులు నిర్వహిస్తుండగా డైల్ 100 కాల్ రాగ వెంటనే అక్కడికి చేరుకొని చూడగా ఓ బిక్షాటన చేసే వృద్ధుడు అపస్మారక స్థితిలోపడి ఉన్నాడు. సమయస్ఫూర్తితో వ్యవహరించి

కానిస్టేబుల్ కె. రవీందర్ వెంటనే బాటిల్ నీళ్లతో అపస్మారక స్థితిలో ఉన్న ఆ వృద్ధుని మొహం పై చెల్లి తట్టి లేపి ఆహారం అందించాడు. ఇది గుర్తించిన స్థానిక ప్రజలు ఆయన చేసిన సేవ చూసి ఆ వృద్ధుని పాలిట దేవుడిలా వచ్చావని ప్రశంసల జల్లు కురిపించారు. సమాచారం తెలుసుకున్న బాలానగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్ఐలు రాంనారాయణ్, హోజీ మియా తోకలిసి కానిస్టేబుల్ రవీందర్, హెచ్.జి వీర స్వామిని షాల్వాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలన్నారు. పోలీసులు అందించే సేవలను ప్రజలకు విధిగా తెలియచేయాలన్నారు.

జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ క్యాంటీన్ కుంభకోణంపై వెంటనే చర్యలు తీసుకోవాలి.: నాగరాజ్ యాదవ్

కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :

గత మూడు సంవత్సరాల్లో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ క్యాంటీన్ టెండర్ ఎక్స్టెన్షన్ ప్రక్రియలో జరిగిన లాలాదేవిల అవకతవకలలో జేఎన్టీయూహెచ్ అధికారులు అనేకమంది ఉన్నారని స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కో–కన్వీనర్ నాగరాజ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ ఈ కుంభకోణం దాదాపు కోటికి పైన ఉంటుందని ప్రాథమిక అంచనా అని, ముఖ్యంగా ఓ మాజీ విసి ఆదేశాలతో ప్రస్తుత యూనివర్సిటీ ఉన్నతాధికారి కేంద్రంగా ఈ వ్యవహారం అంతా నడిచిందని అన్నారు. అధికారి స్థాయి బట్టి పర్సెంటేజీలుగా డబ్బులను పంచుకోవడం జరిగింది, ఈ కుంభకోణంతో ప్రభుత్వ విశ్వవిద్యాలానికి తీవ్ర ఆర్థిక నష్టం జరిగిందని అన్నారు. ఏబీవీపీ దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, వెంటనే విచారణ జరిపించి టెండర్ కి సంబంధించిన మొత్తం డబ్బులను రికవరీ చేసి ఈ కుంభకోణం వ్యవహారంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్క అధికారి పైన కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏబీవీపీ ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు.

గంజాయికి బానిసలు అవుతున్న యువత

–ఇద్దరు వ్యక్తుల నుండి 100 గ్రాముల గంజాయి స్వాధీనం
–కేసు నమోదుచేసి రిమాండ్ కుతరలించిన ఎక్సైజ్ పోలీసులు
–వివరాలు వెల్లడించిన ఎక్సైస్ సీఐ బాలగంగాధర్

తాండూర్ జనవరి11 ప్రజా జ్యోతి :–
గంజాయికి బానిసలుగా మారుతున్న యువతపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కు పదము మోపారు. తాండూర్ రైల్వే స్టేషన్

పరిసర ప్రాంతాలలో గంజాయిని సేవిస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ విజయభాస్కర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ ఏఈస్ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ (ఎస్ హెచ్ఓ) సీఐ బాలగంగాధర్ నేతృత్వంలో తాండూర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా పెట్టి పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారన్న నమ్మదగ్గ సమాచారంతో పార్కింగ్ పరిసర ప్రాంతాల్లో సోదలు నిర్వహిస్తుండగా అక్కడ ముగ్గురు వ్యక్తులలో యుగేందర్, కార్తీక్,ఎండీ . సమీర్ లను తనిఖీ చేయగా జేబులోని తెల్లటి కవర్లో సుమారు 100 గ్రాముల గంజాయి లభించిందని పేర్కొన్నారు. అట్టి వ్యక్తులు గంజాయిని విక్రయించుట సేవించుట నేరమని తెలిపి అదుపులోకి తీసుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా గంజాయిని సేవించిన యువకుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి సేవించుటలో ఉన్న ప్రమాదాలను వివరించడం జరిగిందని తెలిపారు. ఇట్టి సోదాలలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు నిజాముద్దీన్, రవికుమార్, సిబ్బంది భీమయ్య రవి కిషోర్ రమేష్ సతీష్ పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడాలలో రాణించాలి

–పండుగను తలపించేలా క్రీడాకారుల ఉత్సాహం సంతోషపరిచింది
–క్రీడాకారుల అభివృద్ధి కోసం సంపూర్ణ సహకారం అందిస్తా
–విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే బిఎంఆర్
–వ్యాయామ ఉపాధ్యాయుల కృషి అభినందనీయం
–తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ జనవరి 11 ప్రజా జ్యోతి:–
తాండూర్ నియోజకవర్గస్థాయిలో జరిగిన ఎమ్మెల్యే బిఎంఆర్ కఫ్ క్రీడా పోటీలు ప్రశాంతంగా ముగిసాయి. తాండూరు పట్టణ శివారులోని గౌతమి మోడల్ స్కూల్ లో జరిగిన ఎమ్మెల్యే బీఎంర్ కప్ 2025 టోర్నమెంట్ చివరి రోజు (ఫైనల్స్) ను ఎమ్మెల్యే

మనోహర్ రెడ్డి స్వయంగా వీక్షించి, అనంతరం విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనుంచి ప్రతి ఏటా తాండూర్ నియోజకవర్గస్థాయి ఎమ్మెల్యే బిఎంఆర్ కఫ్ క్రీడా పోటీలు జరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం గత నాలుగు రోజులుగా జరిగిన క్రీడా పోటీలలో డిజే తెలుగు నిలిచిన క్రీడాకారులను అభినందించి ట్రోఫీలను అందజేశారు. విజేతలుగా నిలిచిన వారిలో వాలీబాల్ పోటీలలో మొదటి బహుమతిని బషీరాబాద్ %గ్గానూ% జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల కైవసం తీసుకోగా, రెండవ బహుమతిని పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. మూడవ బహుమతిని తాండూరు మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయదులుగా నిలిచారు. అదేవిదంగా త్రోబాల్ విభాగంలో మొదటి బహుమతిని గంగోత్రి ఉన్నత పాఠశాల , రెండవ బహుమతిని మారుతి ఉన్నత పాఠశాల,మూడవ బహుమతిని గౌతమి మోడల్ స్కూల్ కైవసం చేసుకున్నాయి. కబడ్డీ బాలికల విభాగంలో మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాలాల, రెండవ బహుమతిని గౌతమి మోడల్ స్కూల్, మూడవ బహుమతిని యాలాల మండలం అగ్గనూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రవేశం చేసుకున్నారు. అదేవిదంగా కబడ్డీ బాలురు విభాగంలో మొదటి బహుమతిని గౌతమి మోడల్ స్కూల్, రెండవ బహుమతిని యాలాల మండలం పగిడ్యాల్, మూడవ బహుమతిని పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. ఖోఖో బాలుర విభాగంలో మొదటి బహుమతిని గౌతమి మోడల్ స్కూల్, రెండవ బహుమతిని అక్షర కాన్సెప్ట్ స్కూల్, మూడవ బహుమతిని నలంద స్కూల్,కాగా ఖోఖో బాలికల విభాగంలో మొదటి బహుమతిని యాలాల మండలం అగ్గనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెండవ బహుమతిని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్, మూడవ బహుమతిని సెయింట్ మార్క్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలాలు అలాగే , ప్రైవేట్ పాఠశాల నుంచి 191 టీంలలో 2,100 మంది క్రీడాకారులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.క్రీడలలో గెలుపు, ఓటమి అనేది సహజమని ఓటమి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందనేది ప్రతి ఒక్కరు కూడ గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరు గెలిచినా, ఓడినా స్నేహపూరితమైన ఆటలు ఆడాలని, మీరు ప్రతి ఆట తర్వాత మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకోవడం ఎలాగో నేర్చుకుంటే మంచిదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా యుక్త వయసు వచ్చిన యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా, మంచి అలవాట్లను అలవర్చుకొని తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. టోర్నమెంట్ కు అన్ని విధాలుగా సహకరించి, విజయవంతం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులకు, గౌతమి మోడల్ స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేకంగా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు, ఎమ్మెల్యే అభిమానులు ఉన్నారు.

పల్లెటూళ్ళే క్రీడలకు పుట్టినిల్లు

షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్
తొమ్మిది రేకుల ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన యువ నేత రవి
యువతకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్

కేశంపేట, జనవరి 11 (ప్రజా జ్యోతి):
క్రీడలకు పుట్టినిల్లు పల్లెటూర్లు అని ఏ క్రీడ మొదలైన ముందుగా

పల్లెటూర్లలోనే పుడుతుందని షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు. కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ లంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యాచ్ కు ముందు రవీందర్ యాదవ్ బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం మాట్లాడుతూ.. పల్లెటూర్లలో యువత సంక్రాంతి సందర్భంగా చేసే కోలాహలం గురించి చెప్పడం వర్ణతీతం అని అన్నారు. క్రీడలు స్నేహపూర్వకంగా ఆడుతూ గత చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకుంటూ పండగ వాతావరణాన్ని సృష్టించడం జరుగుతుందని, అదేవిధంగా స్నేహభావాన్ని పెంపొందించి దేహదారుఢ్యానికి ఎంతో ఉపయోగపడేలా క్రీడలు టోర్నమెంటులు యువత చేపట్టడం అభినందనీయమని అన్నారు. యువతకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటయని అన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంక్రాంతి పండుగను ఉద్దేశించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు తాజా మాజీ సర్పంచి సావిత్రి బాలరాజు గౌడ్ నవీన్ కుమార్ మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, నాయకులు భూపాల్ రెడ్డి,, జమాల్ ఖాన్, సాజిద్, జగన్మోహన్ రెడ్డి, గణేష్ గౌడ్, వెంకటేష్ ఆయా గ్రామాల యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా ఈనెల ఆఖరి వరకు విడుదల

శేరిలింగంపల్లి,జనవరి 11 (ప్రజాజ్యోతి):
తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం చేసిన దరఖాస్తుల్లో ఏమైనా తప్పులు జరి గినా, పొరపాటున తప్పు డు సమాచారం ఎంటర్ చేశారా అనే విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేస్తోంది. క్షేత్రస్థాయిలో సూపర్ చెక్ పేరుతో సర్వే నిర్వహిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలన కింద దరఖాస్తులు స్వీకరించారు.మరో వైపు ప్రభుత్వం విడుదల చేసిన

ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా?

యాప్ ద్వారా కూడా ఆన్ లైన్ లో అప్లికేషన్లను ప్రభుత్వం స్వీకరించింది.రాష్ట్రంలో 80 ,54,554 లక్షల దరఖాస్తులు అందాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్రాస్ చెక్ చేస్తున్నారు.ఇంటింటికి వెళ్లి సర్వే వివరాలు జల్లెడపడుతు న్నారు.68, 57, 216 మంది దరఖాస్తులను అధికారులు యాప్ ద్వారా సేకరించారు.సర్వే పూర్తన దరఖాస్తులను మరోసారి చెక్ చేయనున్నారు.4 లక్షల ధరకాస్తులను హౌసింగ్ శాఖ అధికారులు సంబంధిత మండలాలకు, మున్సిపల్ అధికారులకు పంపారు.ఈ ధరకాస్తుదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా దరఖాస్తులను క్రాస్ చెక్ చేయనున్నారు.ఇందిరమ్మ యాప్ లో నమోదు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయా..తప్పుడు సమాచారం ఇచ్చారా అనే విషయా లను పరిశీలిస్తారు.తప్పుడు సమాచారం నమోదైతే అందుకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటారు.గ్రామ సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తారు.జనవరి 10న నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టత ఇచ్చారు.ఇందిర మ్మ ఇళ్లతో పాటు రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయానికి ఉపయోగ మైన భూముల వివరాలను గ్రామసభల్లో ప్రకటించాలని కోరారు.
ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారులను ఎంపిక చేస్తాయి.జిల్లా ఇంచార్జీ మంత్రులు ఇందిరమ్మ కమిటీలకు ఆమోదం తెలిపారు.జనవరి నెలాఖరుకు లబ్దిదారుల జాబితాను ప్రకటించ నున్నారు.

నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

సద్వినియోగం చేసుకోవాలని కోరిన టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు

: జా జ్యోతి)పల్లి, జనవరి 11 (ప్రకూకట్
జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు

గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. బండారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో, ఆర్ బి సి లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు.

ముగ్గుల పోటీలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, బలగం మూవీ ఫేమ్ సంజయ్

శేరిలింగంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కె ఎన్క్లేవ్ కాలనీ లో కె కె డిజిటల్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల

పోటీల కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, బలగం మూవీ ఫేమ్ సంజయ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముగ్గుల ను తిలకించి ,మహిళ సోదరీమణులను అభినదించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...సంక్రాంతి సంబురాలలో మహిళ సోదరీమణులు భాగస్వాములు కావడం అభినందనీయం అని,మన సంస్కృతీ సంప్రదాయాలను,సంక్రాంతి పండుగ విశిష్టత ను నేటి తరం వారికి తెలియచేయడం ఈ ముగ్గుల పోటీ ప్రత్యేకత అని ,దీనిని నిర్వహించిన కె కె డిజిటల్ వారు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయమని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.సంక్రాంతి వాతావరణం ముందే వచ్చినట్టు కనిపిస్తుందని , సంక్రాంతి పండుగను పల్లె వాతావరణం ను ప్రతిబిబించేలా ఈ ముగ్గులు ఎంతగానో గొప్పగా వర్ణించారు అని,సంక్రాంతి పర్వదినం ను ప్రతిబింబించేలా చిత్రపటం తో కూడిన వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని వాటిని వేసిన వారిని ప్రత్యేకంగా అభినదించడం జరిగినది.అదేవిధంగా చూడ చక్కని ముగ్గులు వేయడం చాలా గొప్ప విషయం అని,ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు పిఏసి చైర్మన్ గాంధీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన కె కె డిజిటల్,మహిళ కమిటీ సభ్యులను పిఏసి చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,చంద్రిక ప్రసాద్ గౌడ్,నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,సుప్రజ,నరేష్,శివ,శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్,చందు,కల్పన,లత, లక్ష్మి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

– బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్
– చేవెళ్ల లైబ్రరీలో పుస్తకాల వితరణ

చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):
ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్ సూచించారు. శనివారం చేవెళ్ల మండల

కేంద్రంలోని గ్రంథాలయానికి ప్రముఖ కవులు, రచయితలకు చెందిన దాదాపు 80 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ప్రతి ఒక్కరికి పుస్తక పఠనం తప్పనిసరి అని తెలిపారు. ప్రస్తుత సమాజంలో యువత ఫోన్లలో ఎక్కువగా గడుపుతూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలంటే జ్ఞాన సంపద అవసరమని, పుస్తక పఠనం ద్వారానే అది సాధ్యపడుతుందని వివరించారు. పుస్తకాలు చదివితే సమాజంలో ప్రతి అంశంపై అవగాహన వస్తుందని చెప్పారు. సమస్యలు ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఫోన్లలో రీల్స్, వీడియోలు చూడటం తగ్గించి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

మార్కెజి ఇంతేజామి కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్ష ఎన్నికలు

భారి మెజారిటీ తో గెలిపించిన రజియుద్దిన్ అక్తర్ జానీ

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 11, ప్రజా జ్యోతి:
మెట్ పల్లి మర్కజి కమిటీ మిల్లతే ఇస్లామియా అధ్యక్షునిగా భారీ మెజార్టీతో రజియోద్దీన్ అత్తర్ జానీ గెలుపొందారు. అధ్యక్ష ఎన్నికల కోసం నలుగురు అభ్యర్థులు బరిలో ఉండగా

రజియోద్దీన్ అక్తర్ జానీ 583 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు .మెట్పల్లి పట్టణంలోని 16 మసీదులలో ఎన్నికల నిర్వహించారు 1892 ఓట్లు పోలయ్యాయి రజియుద్దిన్ అక్తర్ జానీ 1070, షేక్ వకీల్ 487, షేక్ మొహమ్మద్ 487, మహమ్మద్ అమీర్ 56, ఓట్లు వచ్చాయి.583 ఓట్ల భారీ మెజార్టీతో రజియోద్దీన్ అక్తర్ జానీ గెలుపొందినట్లు ఎలక్షన్ కమిషనర్ అజహర్ అలం ఖాన్ అన్నారు. ఈ పదవి కాలం 2025 నుండి 2027 వరకు కొనసాగుతుందని అన్నారు. అనంతరం రజియోద్దీన్ అక్బర్ జానీ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత భారీ మెజార్టీతో గెలిపించిన మత పెద్దలకు యువతకు ముస్లిం మైనార్టీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం మైనార్టీ సమస్యలు పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.వివిధ పార్టీల రాజకీయ నాయకులు మైనార్టీ సోదరులు యూత్ నాయకులు ఘనంగా సన్మానించారు.

చైనా మాంజాపై పిల్లలకు జాగ్రత్త చెప్పాలి తల్లిదండ్రులు...

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 11, ప్రజా జ్యోతి:

సంక్రాంతి సంబరాలు పాఠశాల సెలవులు సందర్భంగా పిల్లలు పెద్దలు గాలిపటాలు ఎగురవేయడం వలన వాటిని ఉపయోగించి చైనా మాంజా వలన గత సంవత్సరం జరిగిన కొన్ని సంఘటనల్లో ప్రాణ నష్టం జరిగినదిని దీనిని దృష్టిలో పెట్టుకొని పిల్లలకు సంక్రాంతి సెలవు నేపథ్యంలో తల్లిదండ్రులకు చైనా మంజ పై అవగాహన పెంపొందించుకోవాలని, మాంజాతో జరిగే చెడు పరిమాణాలను పిల్లలకు వివరించాలని ఎన్.ఎస్.యు.ఐ కోరుట్ల కాన్స్టిట్యూషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ పేర్కొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా బండ నర్సింహారెడ్డి

కొడిమ్యాల,జనవరి 11,(ప్రజాజ్యోతి):

బిజెపి పార్టీ కొడిమ్యాల మండల అధ్యక్షునిగా అప్పారావుపేట గ్రామానికి చెందిన బండ నర్సింహారెడ్డి ఎన్నికయ్యారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆయనను నియమించినట్లు పార్టీ ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.నర్సింహారెడ్డి గతంలో పార్టీకి చెందిన పలు విభాగాలలో చురుగ్గా పాల్గొన్నారు.నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తనకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నాడు.

ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడికి సన్మానం

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 11, ప్రజా జ్యోతి:
ఇటీవల జరిగిన ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్ష ఎన్నికలలో ఎన్నికైన నూతన అధ్యక్షుడిగా

మహమ్మద్ రజియోద్దీన్ అక్తర్ జానీ ని శనివారం ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్తర్ జానీ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీమోద్దీన్, రెహమాన్, మదర్, ఫెరోస్, సల్లు, కలీమ్, ముఖీమ్, సుమేర్ తదితరులు పాల్గొన్నారు.

'యంగ్ ఇండియా కే బోల్' పోస్టర్ ఆవిష్కరణ

కొడిమ్యాల,జనవరి 11,(ప్రజాజ్యోతి): దేశంలోని ప్రజాస్వామ్య విధానాల్లో యువత చురుకుగా పాల్గొనేలా,ప్రశ్నించే గొంతుకలను ప్రోత్సహించడం కోసం యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం రూపొందించబడిందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ అన్నాడు.మండల కేంద్రంలోని శనివారం 'యంగ్ ఇండియా కే బోల్' పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నాడు.ప్రశ్నించే యువతను ప్రోత్సహించేలా,విద్య,ఉపాధి, సామాజిక న్యాయం,పాలన వంటి తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో వివరించడం జరుగుతుందని,ఇవి నేటి యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటాయని పేర్కొన్నాడు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణ,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,గోల్కొండ రాజు,మ్యాకల శ్రీకాంత్,లింగాల అజయ్,తాళ్లపెల్లి అంజయ్య గౌడ్,తిరుమలేష్,అంతడుపుల జలందర్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో డైవర్షన్ పాలన

అభివృద్ధి జపంతో కూల్చివేతల పర్వం
దినదినగండంగా చిరు వ్యాపారుల పరిస్థితి
రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని , జనవరి 11(ప్రజాజ్యోతి):
రామగుండంలో డైవర్షన్ పాలన కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు.శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల దృష్టిని మరల్చేందుకేఅభివృద్ధి జపంతో కూల్చివేతల పర్వం కొనసాగుతుందని ఆక్షేపించారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి సుందరీకరణ పేరుతో ఎన్టీపీసీ,గోదావరిఖని లో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేస్తూ వారి జీవితాలను రోడ్డుపైకి తీసుకోచ్చారని వాపోయారు.దినదిన గండంగా బతికే పరిస్థితి నెలకోందన్నారు.ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ ప్రభుత్వం దాటవేస్తుందని,ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన మహాలక్ష్మి పథకం కింద మహిళలు నెలకు రూ.2500 వృద్ధులకు రూ.4వేల పెన్షన్ రైతులకు రైతు భరోసా కింద రూ.15 వేల పెట్టుబడి సహాయం ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు.సంవత్సర కాలం గడుస్తునప్పటికి ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.ఓసిపి 5 బాస్టింగ్ లతో పరిసర ప్రాంతాల నివాసాలు పూర్తిగా దెబ్బతీంటున్నాయన్నాయని వాటిపై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడాలన్నారు.సింగరేణి క్వాటర్స్ కు మౌళిక వసతులు కల్పించాలని,దుకాణాలను కూల్చడం కాదని,కాపాడాలని సూచించారు.ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

చేశారు.విలేఖరుల ఈ సమావేశం లో రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్,కల్వచర్ల కృష్ణవేణి,నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,ఎన్.మారుతి,బోడ్డు రవీందర్,నూతి తిరుపతి,సట్టు శ్రీనివాస్,జక్కుల తిరుపతి,ఇరుగురాళ్ల శ్రావణ్,శేషగిరి వెంకన్న,ఆవునూరి వెంకటేష్,ముద్దసాని సంధ్యా రెడ్డి,రాజేష్,ఆతరోద్దీన్ పాల్గొన్నారు.

రామగుండంలో నవనిర్మానానికి నాంధీ

సింగరేణి సహకారం ప్రశంసనీయం
అభివృద్ధితోనే విమర్శలకు సమాధానం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , జనవరి 11(ప్రజాజ్యోతి)
రామగుండంలో నవనిర్మాణానికి నాంధీ పలికినట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సింగరేణి అద్వర్యంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,మనాలి ఠాకూర్ దంపతులు హాజరై నగర మేయర్ బంగి అనిల్ కుమార్,ఎసిపి మడత రమేష్,సింగరేణి ఆర్జీ.1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరిఖనిని మహానగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా చౌరస్తాలో కూల్చివేతలు జరుగుతున్నాయన్నారు.గతంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ స్థానంలో చిన్న చిన్న షాపులు కోల్పోయిన వారికి గాంధి నగర్ లోని సింగరేణి స్థలం తాత్కాలిక షాపులు నిర్మించి ఉపాధి కల్పించినట్లు గుర్తు చేశారు.వాటిని తిరిగి మున్సిపల్ అద్వర్యంలో తొలగించి నూతన షాపింగ్ మాల్ నిర్మించనున్నట్లు చెప్పారు.ఈ స్థలంలో సుమారు రూ.15 కోట్ల వ్యయంతో సుమారు 344 గదులను సింగరేణి సంస్థ నిదులతో నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంప్లెక్స్ ద్వారా గోదావరిఖని నగరానికి కొత్త రూపు తీసుకొస్తుందని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనేక పనులను చేపట్టామని,సింగరేణి ద్వారా 500మెగా వాట్ల సామర్థ్యం గల హైడ్రో పవర్ ప్లాంట్ అండ్ సోలార్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం రాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి

బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,కార్పోరేటర్స్ మహంకాళీ స్వామి,పెద్దెల్లి తేజశ్వని ప్రకాష్,కొలిపాక సుజాత,దుబాసి లలిత,పాతిపెల్లి ఎల్లయ్య,ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్,డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు,అధికారులు డి.వి రావు,ఆంజనేయ ప్రసాద్,వర ప్రసాద్,అంజనేయులు, హనుమంత రావు పాల్గొన్నారు.

తెలంగాణ యునైటెడ్ మోటర్ వైండింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్,కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ బ్యూరో, జనవరి 11, (ప్రజాజ్యోతి)
తెలంగాణ యునైటెడ్ మోటర్ వైండింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్,కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసారు.శుక్రవారం బిజెపి కార్యాలయంలోని రాష్ట్ర ఉపాధ్యక్షులు పామరాజు రామారావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దొంత రవీందర్, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి రత్నాకర్,కోశాధికారి గడ్డం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు దొంతమల్ల రవి లతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ కి శాలువాతో సన్మానించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులతో బండి సంజయ్ కాసేపు ముచ్చటించారు. నాయకులు, సభ్యులు, కలిసిమెలిసి పనిచేసుకోవాలని, ఐక్యమత్యంగా వుంటూ యూనియన్ ను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు దొంత రవీందర్ మాట్లాడుతూ. కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలవడం, వారితో క్యాలెండర్ ఆవిష్కరించుకోవడం మాకు, మా సభ్యులకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్లాల వీరేశం, వెంకట,గంగాధర్, ఎస్.కె గౌస్, ఏ నాగులు, కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాస్, ఇ

సుభాష్, టి వేణుగోపాల్, జాఫర్ హుస్సేన్, టి నాగరాజు, కె రమేష్, ఏం బాలా చారి, జి మహిపాల్ రెడ్డి, డి రాజు, డి మురళి, సిహెచ్ రమేష్, టి ఓదెలు, జి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పట్ట బద్రులను కలుసుకుంటూ,సమస్యలు తెలుసుకుంట

ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
కరీంనగర్ మార్కెఫెడ్ లో మార్నింగ్ వాకర్స్ తో ముఖాముఖీ

కరీంనగర్ బ్యూరో, జనవరి 11, (ప్రజాజ్యోతి)
కరీంనగర్,ఆదిలాబాద్,నిజమాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై అవగాహన ఉన్న తాను ఒక వైపు పట్టబదులను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారంలో నరేందర్ రెడ్డి అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు, శనివారం స్థానిక మార్క్ ఫెడ్ మైదానంలో వాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.పల్లెలన్నీ కనుమరుగు అయిపోయే ప్రమాదం ఉందని యువత బయట దేశాలకు వలస వెళ్తున్నారని,నిరుద్యోగ యువతను రూపుమాపేందుకు తన వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని తను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని వెల్లడించారు.గత 30 యేండ్లలో చాలా మందికి విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందజేయడం జరిగిందని వెల్లడించారు.తమ విద్య సంస్థ లలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు మంచి మంచి హోదాలో స్థిరపడి ఉన్నారని ఉమ్మడినాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడికెళ్లిన చాలామంది విద్యార్థులు మేము మీ విద్య సంస్థలలో చదువుకున్నామని మీరు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని తెలిసింది సార్ మీకు సేవ చేసుకునే అవకాశం మాకు

వచ్చిందని గర్వంగా తెలియజేస్తున్నారని వెల్లడించారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు.బీఈడీ, బీఈడీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 450 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో జిల్లా కేంద్రంలోని టీఎస్డీవో ఫంక్షన్ హాల్ లో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తనని వెల్లడించారు. ప్రెసిడెంట్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, సెక్రటరీ గిరిధర్,శ్రీధర్ చారీ, మహేష్, అవుదరి శ్రీనివాస్, బీర్ల రాజు,వంగ హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలరించిన భజనలు

రాయికల్ జనవరి 11. ప్రజా జ్యోతి :
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం లోని హనుమాన్ భజన మండలి వారు బండారి ముత్తయ్య సారధ్యంలో అంబారిపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకొని శుక్రవారం రోజు

సాయంత్రం ఘనంగా భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అల్లిపూర్ హనుమాన్ భజన మండలి అధ్యక్షులు అనుమల్ల మల్లేశం, బండారి ముత్తయ్య మరియు భజన మండలి సభ్యులు, మహిళలు, జగిత్యాల, చలిగల్ భజనపరులు పాల్గొన్నారు.

సామాన్య కార్యకర్తలను అందలమెక్కించే పార్టీ బిజెపి

బిజెపి నేత బత్తిని ప్రశాంత్

చొప్పదండి, జనవరి 11 (ప్రజా జ్యోతి):
సామాన్య కార్యకర్తలకు కూడా అవకాశం కల్పించి అందలమెక్కించే పార్టీ బిజెపి అని చొప్పదండి పట్టణ బిజెపి నాయకుడు బత్తిని ప్రశాంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను కిందిస్థాయి వరకు తీసుకెళ్లడానికి మండల ప్రధాన కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షునిగా పార్టీ తనకు అవకాశం కల్పించిందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా పార్టీలో వివిధ హోదాలు కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు, కార్యకర్తల సహకారంతో పట్టణ ప్రజా సమస్యలపై పలు ఆందోళనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే వివిధ రకాల సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చినట్లు వివరించారు. ప్రజలకు మేలు చేయడానికి నిర్వహించిన ఆందోళనలకు మద్దతునిచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వార్తల ద్వారా చేయూతనందించిన పాత్రికేయులకు కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి..

ముత్తారం జనవరి,11 ప్రజా జ్యోతి
మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన పొలం లచ్చమ్మ (90) సంవత్సరాలు గల వృద్ధురాలు అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతి చెందగా మిత్రురాలి కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ క్రమంలో గత నెల రోజుల క్రితమే మృతురాలి కొడుకు రాజయ్య మృతి చెంది దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి మళ్లీ వృద్ధురాలు మృతి చెందడంతో వారి

కుటుంబం దుఃఖ సంద్రంలో మునిగిపోయింది. కాగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ కిషన్ రెడ్డి ఓదార్చి, 25 కేజీల బియ్యంతో పాటు రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారెడ్ల రమేష్, ఎండి రహీముద్దీన్, బెల్లంకొండ సుమన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మండల బిజెపి అధ్యక్షునిగా మొగిలి మహేష్

పట్టణ అధ్యక్షునిగా శ్రావణ్

చొప్పదండి, జనవరి 11 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండల బిజెపి అధ్యక్షునిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన మొగిలి మహేష్, పట్టణ అధ్యక్షునిగా చిల్ల శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ తమ





నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా ఇన్చార్జి వెంకటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బూతు స్థాయి నుండి పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయానికి అహర్నిశలు పాటుపడతా మని పేర్కొన్నారు.

పట్ట బద్రులను కలుసుకుంటూ,సమస్యలు తెలుసుకుంట

కరీంనగర్ బ్యూరో, జనవరి 11, (ప్రజాజ్యోతి)
కరీంనగర్,ఆదిలాబాద్,నిజమాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై అవగాహన ఉన్న తాను ఒక వైపు పట్టబదులను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారంలో నరేందర్ రెడ్డి అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు, శనివారం స్థానిక మార్క్ ఫెడ్ మైదానంలో వాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.పల్లెలన్నీ కనుమరుగు అయిపోయే ప్రమాదం ఉందని యువత బయట దేశాలకు వలస వెళ్తున్నారని,నిరుద్యోగ యువతను రూపుమాపేందుకు తన వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని తను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని వెల్లడించారు.గత 30 యేండ్లలో చాలా మందికి విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందజేయడం జరిగిందని వెల్లడించారు.తమ విద్య సంస్థ లలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు మంచి మంచి హోదాలో స్థిరపడి ఉన్నారని ఉమ్మడినాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడికెళ్లిన చాలామంది విద్యార్థులు మేము మీ విద్య సంస్థలలో చదువుకున్నామని మీరు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని తెలిసింది సార్ మీకు సేవ చేసుకునే అవకాశం మాకు వచ్చిందని గర్వంగా తెలియజేస్తున్నారని వెల్లడించారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు.బీఈడీ, బీఈడీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 450 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో జిల్లా కేంద్రంలోని టీఎస్డీవో ఫంక్షన్ హాల్ లో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తనని వెల్లడించారు. ప్రెసిడెంట్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, సెక్రటరీ గిరిధర్,శ్రీధర్ చారీ, మహేష్, అవుదరి శ్రీనివాస్, బీర్ల రాజు,వంగ హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్లో ముగ్గుల పోటీలు

ఇల్లందు/ జనవరి 11,(ప్రజాజ్యోతి) :
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్ లో శనివారం పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఒంగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి పండుగను తమ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని

విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థుల కోరిక మేరకు లక్కీ డిప్ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు 15 కన్సోలేషన్ బహుమతులను అందజేశామన్నారు. అదేవిధంగా ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సురేష్, ఆశ్రఫ్, ఆర్తి, సౌందర్య, రేష్మ, పద్మావతి, ఆయేషా, రహీమా, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ ను సన్మానించిన స్వచ్ఛ ఆటో కార్మికులు

ఇల్లందు/ జనవరి 11, (ప్రజాజ్యోతి) :
ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును శనివారం స్వచ్ఛ ఆటో కార్మికులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటో కార్మికులు మాట్లాడుతూ ప్రస్తుత పాలకవర్గంలో 30 మంది కార్మికులకు ఉపాధి

కల్పించడం జరిగిందన్నారు.మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు రావడంలో చైర్మన్, పాలకవర్గం, అధికారుల సూచనలతో తడి పొడి చెత్త వేరు చేయడంలో ఇబ్బందులు కలిగిన వారి సూచన మేరకు పనిచేశామని, దేశ వ్యాప్తంగా అవార్డు వస్తుందని భావించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ , రామారావు, రాజేష్, రాజు, మంగ, పద్మ సంపత్, రెడ్డి, సాల్మన్ రాజ్, రమ, విజయ, మధు వాణి, మహేష్, నాగమణి, మల్లయ్య, నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

ఆకట్టుకున్న రంగవల్లులు, కైట్స్ ఫెస్టివల్

ఇల్లెందు/ జనవరి 11, (ప్రజాజ్యోతి) :
ఇల్లెందులో సంక్రాంతి శోభ ముందస్తుగానే వచ్చేసింది. పాఠశాలలకు సెలవులు కావడంతో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం రంగవల్లుల పోటీలను

నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినులు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రాలంకరణలతో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ రంగవల్లులతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అంతేకాకుండా కైట్స్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు పతంగులను ఎగురవేస్తూ ఎంజాయ్ చేశారు. పట్టణంలోని మార్గదర్శిని పాఠశాలలో ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులు పండుగల విశిష్టతలను తెలుసుకునేలా పాఠశాలలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ యాదగిరి రాంబాబు తెలిపారు.

సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ

ఇల్లందు/ జనవరి 11, (ప్రజాజ్యోతి) :
సింగరేణి సంస్థ ఏరియా సేవా సమితి ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సేవా అధ్యక్షురాలు వీసం రమ పేర్కొన్నారు. శనివారం సేవా సమితి సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు

నిండాలని ఆకాంక్షించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఇల్లందు ఏరియా సేవా సమితి ద్వారా ఓసి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాది అవకాశాల కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ్య మహిళలు, టైలరింగ్, మగ్గం, బ్యూటిషియన్ కోర్సులతో పాటుగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సేవా సమితి కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్, సేవా కార్యదర్శి సులక్షణ, సేవా సమితి సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే తన లక్ష్యం: మంత్రి తుమ్మల

దమ్మపేట/ జనవరి11 (ప్రజాజ్యోతి) :
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం మండల పరిధిలోని మారుమూల గిరిజన పంచాయితీ

అయినటువంటి పూసుకుంట లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కటుకూరు గ్రామం నుండి ముల్కలపల్లి మండలంలోని రాచన్నగూడెం గ్రామానికి మంజూరు అయిన రోడ్డు మార్గ పనులకు,అత్యాధునిక సాంకేతికతతో నిర్మితమవుతున్న వంతేనలకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన పంచాయితీ అయినటువంటి పూసుకుంట వాసుల అభివృద్ధి తన చిరకాల స్వప్నం అని తెలిపారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం పామాయిల్ మొక్కను నాటి ఉద్యానవన పంటల సాగు పై గిరిజన రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో ఐటిడిఏ నిధులతో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘు రామిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణీ శ్రీనివాస్, సహకార సంఘం అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి వసుధ ఆర్థికసహాయం

భద్రాచలం టౌన్/జనవరి 11(ప్రజాజ్యోతి) :
భద్రాచలంకు చెందిన హెూంగార్డు ఎం. సత్యనారాయణ సతీమణి , బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలైన ఎం. రమకు వసుధ ఫౌండేషన్ ఆర్థికసహాయం అందించింది. అత్యవసరంగా ఆమెకు చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ను ఆర్థిక సహాయం అందించాలని కోరాగా ఇందుకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సానుకూలంగా స్పందించి రూ. 10,000 చెక్ రూపంలో అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస రాజు ద్వారా ఇందుకు సంబంధించిన చెక్కును ఆమె భర్త హెూంగార్డు సత్యనారాయణకు భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో సైతం ఇటువంటి సేవలను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలు రమ కు వసుధ ఫౌండేషన్ ఇప్పటికే రూ.20 వేలు చికిత్స కోసం అందజేయగా రెండో విడతగా రూ 10 వేలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పివీ సత్యనారాయణ,

ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.

దేవి స్వీట్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి జనవరి11 ప్రజా జ్యోతి.
పట్టణంలోని బస్టాండ్ కాంప్లెక్స్ లో గల జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఏర్పాటు చేసుకున్న దేవి స్వీట్స్ షాపును సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి క్వాలిటీ తో ప్రజలకు స్వీట్లు, తిను బండారాలు అందజేయాలని, మార్కెట్లో క్వాలిటీ తోటే ఉత్తమైన పేరు వస్తుందని జొన్నలగడ్డ శ్రీనివాసరావును అభినందించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, విజయ సారథి రెడ్డి, చల్లగుండ్ల కృష్ణయ్య, కమల్ పాషా, యూనిస్,వంగరి రాకేష్ , గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

ఘనంగా చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో నోవాటో వేడుకలు

శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కాలేజీ నందు నోవాటో వేడుకలు ఘనంగా నిర్వహించారు . కళాశాల చైర్మన్

మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ డిప్లమా విద్యార్థుల అభ్యున్నతికి కళాశాల ఎంతగానో కృషి చేస్తుంది అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి ఎస్బి టెట్ చైర్మన్ పుల్లయ్య మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. సాంకేతిక రంగంలో జరిగేటటువంటి మార్పులను అవగాహన చేసుకుని దానికి అనుగుణంగా విద్యార్థి తనకు తాను మార్పు చెందిన అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశం ఉంటుంది అన్నారు. నూతన సాంకేతిక ఉరవడులకు సామాజిక స్పృహను జోడించి అభ్యసించడం ద్వారా విద్యార్థులు ఎంతో ఉన్నత భవిష్యత్తును ఉన్నత స్థానాన్ని చేరుకోవడానికి సాధ్యమవుతుంది అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ వయసు అంటే సర్దుబాటు సమయం అని అర్థం ఈ సమయంలో వారు తీసుకునే నిర్ణయాలు వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయి కాబట్టి ప్రతి విద్యార్థి తా ఆమె భవిష్యత్తులో ఎలా ఉండాలో నిర్ణయించుకోవడానికి ఇది సరైన సమయం అన్నారు. వారి ఎంచుకున్న మార్గంలో విజయం సాధించడానికి మా శ్రీ చైతన్య విద్యాసంస్థలు తగినంత సహాయ సహకారాలు అందిస్తాయి అన్నారు. కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఈ నోవాటో ప్రోగ్రాం ద్వారా డిప్లమా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలకటం ఆహ్వానించదగిన విషయమని, విద్యార్థి నిరంతరం విద్యనార్జించడానికి శ్రమించినప్పుడు మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించడానికి అవకాశం ఉంటుంది అని వారి లక్ష సాధనకు శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ సామాజికపరంగా, సాంకేతిక పరంగా వారికి అన్ని రకాలుగా శిక్షణలు ఇవ్వటానికి కృషి చేస్తుంది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కళాశాలకు చేరుకునేటటువంటి క్రమంలో ఆత్మ నియోనతా భావానికి లోను కాకుండా వారిని ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులకు సంబంధించి జరిగేటటువంటి ఆహ్వాన కార్యక్రమంలో భాగస్వాములు చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దీనిలో పాల్గొన్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల బి ఓ జి మెంబెర్ ప్రొఫెసర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ మేము మా విద్యార్థులు జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థల్లోకి ప్రవేశించడానికి ఉత్తమ విద్యా ప్రమాణాన్ని అందిస్తున్నాము అని మా విద్యార్థులు భారతదేశం విదేశాలలో అనేక ఎమ్.ఎన్.సీ లలో ఉద్యోగాలు పొందడానికి మా నాణ్యతకు నిజమైన ఫలితాలు మా కళాశాలలోని ప్రతి విద్యార్థికి మేము అందించే విద్య యొక్క ప్రమాణాన్ని చూపుతాయి అని అన్నారు. డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ప్రపంచాన్ని జయించాలి అంటే డిప్లొమా చదివే ప్రతి ఒక్కరు ప్రాక్టికల్స్ పై మంచి అవగాహనా పెంచుకోవాలని, అప్పుడు

సబ్జెక్టు పై మంచి అవగహన వస్తుంది అని మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ వంటి విభాగాల్లో డిప్లొమా పూర్తి చేసిన వారు స్వయం ఉపాధి ద్వారా కూడా స్థిరపడొచ్చు అని తెలిపారు. ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ నేడు పాలిటెక్నిక్ అభ్యర్థులకు కార్పొరేట్ సంస్థలు ఎర్రతివాచీ పరుస్తున్నాయి. ప్రారంభంలో ఏడాదికి రూ 1.5 నుంచి 2 లక్షల ప్యాకేజీతో సంస్థలు ఉద్యోగాలిస్తున్నాయి. ఐటీ బూమ్ ఉన్నా, లేకున్నా.పాలిటెక్నిక్ చదివినవారికి భారీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఖాయం అన్నది నిపుణుల అభిప్రాయం. మరోవైపు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందించే కోర్సులివి అని దాంతో పాలిటెక్నిక్ కోర్సుల వైపు మొగ్గుచూపేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది అని తెలిపారు.డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజం లో మంచి పేరు తెచ్చుకోవాలి అంటే సోషల్ మీడియా సాధనలు కు దూరంగా ఉండాలని, అప్పుడు చదవుపై వ్యక్తి గత శ్రద్ధ పెట్టవచ్చు అని,ఇలా చేస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి మాట్లాడుతూ సమాజం లో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికీ అనుగుణంగా తర్పిదు పొందాలి అని తెలిపారు పాలిటెక్నిక్ కోర్సుల్లో ఐదో సెమిస్టర్లో ఆరునెలలు విద్యార్థి తప్పనిసరిగా పరిశ్రమలో శిక్షణ పొందాలనే నిబంధనను తాజాగా అమల్లోకి తెచ్చారు. తద్వారా విద్యార్థికి ప్రాక్టికల్ నాలెడ్జతోపాటు అనుభవం కూడా వస్తుందిఅని అన్నారు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సెక్రటరీ పుల్లయ్య గారితో బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమం లో విద్యార్థుల నృత్య ప్రదర్శన అలరించింది విద్యార్థులు అట పాటలతో అలరించారు, ఈ కార్యక్రమం లో కళాశాల విభాగల అధిపతులు కుమార్ , హరి ప్రసాద్, చిరంజీవి , కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలకై ముఖాముఖీ

ఇల్లందు/ జనవరి 11, (ప్రజాజ్యోతి) :
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య ఆదేశాల మేరకు శనివారం కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు జియం కార్యాలయంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, కెఒసి ప్రాజెక్ట్

అధికారి గోవిందా రావులు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసి నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత వైద్యపరీక్షల కొరకు పంపించిన అనంతరం నియామక ఉత్తర్వులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ కె. సాయి స్వరూప్, అజయ్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డెర ఓబన్న 207వ జయంతి

నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్

భద్రాచలం టౌన్/ జనవరి 11(ప్రజాజ్యోతి) :
భద్రాచలం పట్టణంలోని వడ్డెర కార్మిక సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 207 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి ముఖ్య అతిథిగా పాల్గొన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వడ్డెర కార్మిక సోదరులకు వడ్డెర ఓబన్న జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ప్రభుత్వాల నుంచి

వచ్చే రాయితీలు పొందాలని. హక్కులు సాధించాలని అన్నారు..దేశ స్వాతంత్ర పోరాటంలో వడ్డెర ఓబన్న పాత్ర చాలా గణనీయమైందని అన్నారు.

తెల్లదొరలను గడగడలాడించిన వడ్డే ఓబన్న కార్మిక వడ్డెర సంఘం

తెల్లదొరలను గడగడలాడించిన చరిత్ర వడ్డే ఓబన్నది అని వడ్డెర సంఘం నాయకులు అన్నారు. ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికంటే ముందే వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతిగా బ్రిటిష్ వారి సేనలపై సమరసింహంలా విరుచుకుపడి 3000 మంది బ్రిటిష్ సైనికులను మట్టు పెట్టారన్నారు. దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి పరుగులు పెట్టించిన ఓబన్నా పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ,బద్ది బాబి, వడ్డెర కార్మిక సంఘం నాయకులు గుంజా చెన్నకేశవ, గుంజ లక్ష్మణ్ బాబు,సాయి, రామకృష్ణ, మల్లయ్య తదితరులు ఉన్నారు.

ఈఓ రమాదేవిని కలిసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్

భద్రాచలం టౌన్/ జనవరి 11(ప్రజాజ్యోతి) :
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో యల్ రమాదేవిని శనివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆల్ పెన్షనర్స్ 20 25 సంవత్సర డైరీ, క్యాలెండర్ ను అందజేసి



ఆమెను సాలువలతో సన్మానించారు. అనంతరం ఈవో పెన్షనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అయిన మీకు స్పెషల్ దర్శనం తప్పనిసరిగా ఏర్పాటు చేయిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎల్వీ ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో అథ్లెటిక్ లో గెలుపొందిన కృష్ణవేణికి సన్మానం

బూర్గంపహాడ్/ జనవరి 11 (ప్రజా జ్యోతి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక-తాళ్లగొమ్మూరు పంచాయతీ నివాసి కనితి కృష్ణవేణి జనవరి 4,5 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ కాంపిటీషన్లో 100 మీటర్స్ లో మూడో స్థానం,200 మీటర్స్ లో రెండో స్థానం,లాంగ్ జంప్ లో రెండో స్థానం,100 రిలే లో మూడవ బహుమతి పూర్తిగా 4 బహుమతులు సాధించిన కృష్ణవేణి కి బూర్గంపహాడ్ మండలం బిజెపి పార్టీ కేసగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తాళ్లగొమ్మూరు గ్రామ అంగన్వాడి టీచర్ కణితి కృష్ణవేణి కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కేసగాని శ్రీనివాస్ గౌడ్,బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, చుక్కపల్లి బాలాజీ,దుప్పటి సురేష్,వెలిశెట్టి రామారావు, కోడెబోయిన రవి తదితరులు పాల్గొన్నారు..

సమాజంలో పత్రిక రంగానికి ప్రత్యేక గుర్తింపు

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి
ఘనంగా ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్ కర్నూల్ జనవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సమాజంలో పత్రికా రంగానికి ప్రత్యేక గుర్తింపు స్థానం ఉంటుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ను ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇటు అధికారులకు అటు

రాజకీయ నాయకులకు మధ్య వారదులుగా ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో జర్నలిస్టుల, పత్రికల పాత్ర కీలకమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజా జ్యోతి దినపత్రిక ఎప్పటికప్పుడు సమస్యలపై ప్రచారణలు చేస్తూ, పత్రికా రంగంలో ప్రజా జ్యోతి దినపత్రిక ప్రత్యేక గుర్తింపు పొందిందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కొనియాడారు. దినపత్రికల్లో వార్తలు రాసేటప్పుడు నిర్భయంగా స్వేచ్ఛ యుత వాతావరణంలో వార్తలు ప్రజల పక్షాన రాయాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సూచించారు. ప్రజా జ్యోతి దినపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు ప్రజాజ్యోతి దినపత్రిక ప్రతినిధులు జిల్లా స్టాపర్ సయ్యద్ షఫీ, ఆర్సి ఇంచార్జ్ హమీద్ ఖాన్, ప్రజా జ్యోతి టౌన్ రిపోర్టర్ నేహాల్ అహ్మద్, రిపోర్టర్ ఆరిఫ్ అహ్మద్, రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బిగ్ టివి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

జహీరాబాద్, జనవరి 11(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మానవసేవయే మాధవసేవగా అదొక్కటే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నటువంటి మీడియా ఇప్పుడు ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని బిగ్ టీవీ ఆధ్వర్యంలో బాలాజీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని నెంబర్ (5) స్కూల్ ఆవరణలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్

పట్టణంతో పాటు నలుమూలల గ్రామాల నుండి ఈ ఉచిత క్యాంపుకు ప్రజలు వచ్చి వారి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు కావలసిన షుగర్ టెస్ట్, బీపీ, ఈసీజీ, వంటి తదితర రోగాలను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం రోగులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్మించిన బిగ్ టీవీ యజ మాన్యానికి అలాగే బాలాజీ ఆస్పత్రి డాక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు బాలాజీ హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్, మాజీ కౌన్సిలర్ రాములు నేత, బి ఆర్ ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్, నెంబర్ 5 పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రత్నయ్య, బి ఆర్ ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్, బాలాజీ ఆసుపత్రికి వైద్యులు, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

తలసేమియాతో బాధితులకు సహాయాన్ని అందించడమే శిబిరం లక్ష్యం

- అగర్వాల్ సమాజ్ తెలంగాణ, హైదరాబాద్ కటోపీస్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్

సోమాజిగూడ,జనవరి11(ప్రజాజ్యోతి) :

అగర్వాల్ సమాజ్ తెలంగాణ, హైదరాబాద్ కటోపీస్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ మరియు హోల్‌సేల్ ఆర్ట్ సిల్క్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త రుగ్మత అయిన తలసేమియాతో బాధపడుతున్న వ్యక్తులకు కీలకమైన సహాయాన్ని అందించడం ఈ శిబిరం లక్ష్యం అని అన్నారు. 314 యూనిట్ల సేకరించిన రక్తాన్ని తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీకి దానం చేస్తారన్నారు. ప్రెసిడెంట్ మనీష్ అగర్వాల్ దాతలందరికీ వారి నిస్వార్థ సహకారానికి ధన్యవాదాలు మరియు ఎక్కువ మంది రక్తదానం చేసేలా ప్రోత్సహించారు. శిబిరంలో తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్‌తో సహా, అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు మనీష్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం అగర్వాల్, కోశాధికారి నవీన్ అగర్వాల్, కార్యదర్శి కపూర్ చంద్ మరియు హైదరాబాద్ కటోపీస్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ మరియు ఆర్ట్ సిల్క్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కీలక ప్రతినిధులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

డూ.. డూ బసవన్నా..

అలంకరణలో ఆకట్టుకుంటాయి. ఈ సంప్రదాయం ప్రస్తుతం చాలా అరుదుగా దర్శనమిస్తోంది. వ్యవసాయానికి దన్నుగా ఉండే బసవన్నలు లేకపోవడమే నేడు ఈ పరిస్థితికి కారణమని రైతులు చెబుతున్నారు. పండుగ నెల వచ్చిందంటే బసవన్నలు గ్రామాల్లో తిరుగుతూ.. సందడి చేయడం పరిపాటి. సంక్రాంతికి కొన్ని చోట్ల ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంటారు. గ్రామ నడిబొడ్డున ఆటలు ఆడించి ప్రజలను ఆనందింపజేసే వారు. ఇలాంటి గంగిరెద్దుల ఆటకు ఎంతో చరిత్ర ఉంది. ఒకప్పుడు జిల్లాలో కొత్తగూడెం లోని రామవరం లో గంగిరెద్దులను ఆడించేవారు ఉండేవారు.. ప్రస్తుతం వారు కూడా కనుమరుగవుతున్నారు.. ఇప్పుడు ఏక్కడో ఒక చోట కనిపిస్తున్నారు. కోడె గిత్తలకు శిక్షణ ఇచ్చి సంక్రాంతి పండగకు ప్రత్యేక ప్రదర్శనలు చేస్తుంటారు. ఆకట్టుకేనే అలంకరణ.. గంగిరెద్దుల అలంకరణ ఆకట్టుకునేలా ఉంటుంది. ఉన్నంతలో అందంగా తీర్చిదిద్దుతారు. బట్టలను బొంతలుగా కుట్టి, వాటికి అద్దాలు పొదుగుతారు. మరింత ఆకర్షణ కోసం చెమ్కీ దండలు జతచేసి, మూపురం నుంచి తోక వరకూ కప్పుతారు. ముఖం దగ్గర రంగుల తోలు కుచ్చు, మూతికి తోలుతో కుట్టిన శిఖమారు కడుతారు. కాళ్లకు గజ్జెలు, మెడలో గంటలు కట్టి బసవన్నను అలంకరిస్తారు. వాటికి ఆడించే కళాకారులూ ప్రత్యేకంగా ముస్తాబవుతారు. నెత్తిన రంగుల తలగుడ్డ, మూతిమీద కోరమీసాలు, చెవులకు కమ్మల జోడు, పాత కోటు, చేతికి వెండి మురుగులు, పంచె ధరించి ఆకర్ష ణీయంగా కనిపిస్తారు. సన్నాయి. బూర, డోలు, చేతిలో చిన్న కంచు గంట పట్టుకొని ప్రదర్శన నిర్వహిస్తారు. ఆటతో పాటు గాత్రంతోనూ వినోదాన్ని పంచుతారు.

ఆడిస్తూ.. ఆశీర్వదిస్తూ..

సంక్రాంతి పర్వదినాల్లో ఇంటింటికీ తిరుగుతూ గంగిరె ద్దులను ఆడిస్తారు. తమ ఇంటికొచ్చిన గంగిరెద్దును సాక్షాత్తు నందీశ్వరుడి స్వరూపంగా భావించి ఇంటి వాళ్లు హారతి పట్టి పూజిస్తారు. "డూ..డూ బసవన్న.. రారా బసవన్నా..' అనగానే ఎద్దులు ముందుకు వస్తాయి. "అమ్మవారికి దండం పెట్టూ..అయ్యగారికి దండం పెట్టు ' అనగానే ముందరి కాలెత్తి సలాం చేస్తాయి. "అయ్యగారికి శుభం కలుగుతుందా..? తలపెట్టబోయే కార్యం సఫలమవుతుందా..?' అనగానే గంగిరెద్దులు తలాడించడాన్ని శుభ సూచికంగా, నందీశ్వరుడి దీవెనగా భావిస్తారు. గంగిరెద్దువాళ్లు కూడా ఎద్దు ముందు కాళ్లను ఛాతీమీద పెట్టుకొని ఆడిస్తారు. ఇంటిల్లిపాదినీ తమదైన శైలిలో పొగుడుతూ..ఆశీర్వచనాలు ఇస్తారు.

జనవరి 26 నుంచి నాలుగు సంక్షేమ కార్యక్రమాల అమలు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జనవరి 26 నుంచి పేద ప్రజల కోసం నూతనంగా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార

పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన 80 ఇళ్ల గృహ సముదాయాన్ని ప్రారంభించి, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అప్పగించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి కానుకగా పేదలకు 80 డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, గత 10 సంవత్సరాల సమయంలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు సంవత్సర సమయం పట్టిందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇల్లు అని, రాబోయే రోజులలో వేల సంఖ్యలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతుకూలీ లకు ఆర్థిక సహాయం వంటి పథకాలపై చర్చించామని, అర్హులకు జనవరి 26 నుంచి ఈ పథకాలు అమలు అవుతాయని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందుతాయని, వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల రైతు భరోసా అందిస్తామని, భూమిలేని నిరు పేద కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడతలుగా అందిస్తామని అన్నారు. జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, మొదటి విడతలో ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు 3500 ఇండ్లు అందిస్తున్నామని, లబ్ధిదారుల సర్వే 90 శాతం పూర్తయిందని, గ్రామ కమిటీలు, గ్రామ సభలు పెట్టి అందరి సమక్షంలో అర్హులను ఎంపిక చేసి వారికి ఇండ్లు ఇస్తామని అన్నారు. రాబోయే రోజులలో రోడ్డు, పార్క్ నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఇండ్ల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నేడు శుభ దినమని అన్నారు. భూమి లేని నిరుపేదలకు సంక్రాంతి లోపు ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా మంత్రి తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల నేడు ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పుడున్న ఇండ్లకు రోడ్డు కోసం కూడా మంత్రి రెండు కోట్లు మంజూరు చేశారని, అదే విధంగా ప్రజల కోరిక మేరకు జనవరి 20 లోపు ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజల అవసర పనులను మంత్రి వెంటపడి అధికారులతో చేయిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా మహిళలకు స్వయం ఉపాధి యూనిట్లు కూడా త్వరలో మంజూరు అవుతాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పేదలకు ఇండ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో లిఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న ప్రజల కోసం డంపింగ్ యార్డ్ నుంచి ఇక్కడి వరకు 2 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు చివరి దశకు చేరాయని, వచ్చేవారం పనులు ప్రారంభమవుతాయని అన్నారు. కాలనీ మధ్యలో అందుబాటులో ఉన్న ఎకరం స్థలంలో 50 లక్షలతో పిల్లల కోసం ప్రత్యేక పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, , సంబంధిత అధికారులు, 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమార్, 59వ డివిజన్ కార్పొరేటర్ పట్టపోతుల లలిత రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అందవైఖరిలో అధికారులు.. రెచ్చిపోతున్న అక్రమార్కులు

- ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న మట్టి మాఫియా
- అంద వైఖరి వ్యవహరిస్తున్న అధికారులు
- చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల తీరు
- అక్రమ మట్టి రవాణాలను అరికట్టడంలో పూర్తిగా విఫలం
- ముందస్తు ముడుపులు అందాయని ఆరోపణలు
- విజిలెన్స్ అధికారులు దృష్టిసారించి మట్టి రవాణాను అరికట్టాలి



నర్సాపూర్,హత్నూర(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షలాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.కొందరి ప్రజా ప్రతినిధుల పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.హత్నూర మండలం తర్కల ఖానాపూర్,మల్కాపూర్ చెరువులలో నుండి 15 రోజులుగా కొన్ని వందల టన్నులకు పైగా మట్టి తరలించాలని ఆరోపణలు బలంగానే వినవస్తున్నాయి.నర్సాపూర్, సంగారెడ్డి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న మల్కాపూర్ చెరువులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలు అర్జిస్తున్నారు.ప్రధాన రహదారి పక్కన జరిగే అక్రమ మట్టి తవ్వకాలు అధికారులకు మాత్రం కానరావడం లేదు.ప్రతిరోజు రాత్రి వేళలో వందల ట్రిప్పులకు పైగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు.అధికారులకు అక్రమ పట్టి రవాణాపై ముందస్తు ముడుపులు అందాయని బలమైన ఆరోపణలు వెలివెత్తుతున్నాయి.మట్టి తవ్వకాలు,అక్రమ రవాణాను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు పేర్కొన్నారు.రాత్రి వేళలో జరిగే అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్,ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటం ఎంత మేరకు మామూలు ముట్టాయో తెలిపేందుకు నిదర్శనం వారి మౌనం.మట్టి రవాణాపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి అక్రమార్కుల ఆగడాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

జహీరాబాద్, జనవరి 11(ప్రజా జ్యోతి న్యూస్)

ఝరాసంగం మండల ఎస్ఐ నరేష్ కుమార్ చేతుల మీదుగా శ్రీ కేతకీ రజక సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎండి ముల్తానీ కాంగ్రెస్ నాయకులు అభిలాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మజర్అహ్మద్, పరమేశ్వర్, బాగప్ప, శివన్న, గోపాల్, అమృతం, రజక సంఘం నాయకులు శ్రీశైలం, కృష్ణ, రాజు, నరేష్, శివకుమార్ ఎల్గొయి రాజు, నాగభూషణం, రవి, యాదగిరి, శ్రీయాంక్ డిజిటల్స్ నర్సింహ మరియు తదితరుల పాల్గొన్నారు.

ఆటలలో గెలుపోటములు సహజం

జహీరాబాద్, జనవరి 11(ప్రజా జ్యోతి న్యూస్)

ఆట పోటీలలో గెలుపోటములు సహజమని ఎవరు మనస్పర్థలు లేక శాంతి

యత వాతావరణంలో స్నేహ పూర్వకంగా క్రికెట్ మ్యాచ్ ఆడాలని జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ జహీరాబాద్ పట్టణ కేంద్రంలో మెథడిస్ట్ రూరల్ హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వాహకులు ఇజ్రాయెల్ బాబీ ఆధ్వర్యంలో 5 రోజు లకు గాను డే అండ్ నైట్ కొనసాగే రెవరెండ్ జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం మధ్యాహ్నం జిబి గార్డెన్ మెమోరియల్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మొదటి రోజు మొదటి మ్యాచ్ హుగ్గెల్లి మరియు దిగ్వాల్ నడుమ కొనసాగగా హుగ్గెల్లి విజయం సాధించింది. 2వ మ్యాచ్ ఇప్పపల్లి మరియు విద్యుత్ శాఖ జహీరాబాద్, 3వ మ్యాచ్ పీబిసి కాలనీ జహీరాబాద్, కానపూర్ కోహిర్ నడుమ హెూరా హెూరీగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు సత్యనందం, రాజారావు, దేవదాస్, ప్రదీప్, జోన, నిరంజన్, అశోక్, మరియు అమృత్ అల్లీపూర్, సామెల్, రాజు,ప్రవీణ్, యోహాన్, మోహన్, నాతాన్, జోన నరేష్, ప్రవీణ్,లావన్, వింకుల్, ప్రవీణ్ జోన్స్, నవీన్ చింటూ,బాబీ,స్వరాజ్, కరన్ అల్లీపూర్, కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

మొదటిపేజీ తరువాయి..

పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు

నేటినుంచి పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

..మొదటిపేజీ తరువాయి

ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్, స్కాట్‌లాండ్, మలేషియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ప్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివెల్ ఉంటుందన్నారు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రాచీన కట్టడాలను, దేవాలయాలను పరిరక్షించాల్సి ఉందన్నారు. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967